# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

శుక్రవారం, అక్టోబర్ 6, 2023,

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. సమాచార శాఖలో ఖాళీల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్, అక్టోబరు 5:** సమాచార శాఖలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులకు మోక్షం కలిగింది. పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1384ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 88 పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనుంది. తెలంగాణలోని 33 జిల్లాలకు గాను ప్రతి జిల్లాకు ఒక సహాయ పౌర సంబంధాల అధికారి, ఇద్దరు పబ్లిసిటీ అసిస్టెంట్లను నియమించనున్నారు. హైదరాబాద్‌లోని కమిషనరేట్‌లో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయనున్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సమాచార పౌర సంబంధాల శాఖలో పోస్టులు భర్తీ చేయడం ఇదే తొలిసారి.

# లోక్ పోల్ సర్వేలో సంచలన ఫలితాలు..!

**తెలంగాణలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ వారం రోజుల్లోగా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వచ్చే సారి ఏ పార్టీ అధికారంలోకి రాబోతుందనేది తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇంటర్నల్‌గా సర్వేలు చేయించుకుంటున్నాయి.**




**హైదరాబాద్:** వీటితో పాటు తెలంగాణ ప్రజల నాడి ఎలా ఉందో తెలుసుకోవడానికి పలు ప్రైవేట్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళి ఎలా ఉండబోతుందని లోక్ పోల్ సంస్థ ప్రీ-పోల్ సర్వే నిర్వహించింది. ఈ ప్రీ-పోల్ సర్వేలో అధికార బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఫలితాలు రాగా.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి ఊరట కలిగించేలా సర్వే రిజల్ట్స్ ఉన్నాయి. ఎన్నికల ముంగిట ప్రీ-పోల్ సర్వే రిజల్ట్స్ తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. లోక్ పాల్ తాజా సర్వేలో అధికార బీఆర్ఎస్ పార్టీ 39 - 42 శాతం ఓట్ షేర్ సాధించి.. 45 - 51 స్థానాలను గెలుస్తుందని వెల్లడించింది. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ 41-44 శాతం ఓటింగ్ సాధించి.. 61-67 సీట్లను కైవసం చేసుకుంటుందని పేర్కొంది. ఇక బీజేపీ 10 - 12 శాతం ఓటింగ్ సాధించి.. 2 - 3 స్థానాల్లో గెలుస్తుందని అంచనా వేసింది. ఎంఐఎం పార్టీ 3-4 పర్సంట్ ఓట్ షేర్ సాధించి.. 6-8 చోట్ల విజయం సాధిస్తుందని వెల్లడించింది. ఇతరులు 3-5 శాతం ఓటింగ్ సాధించి.. 0-1 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ సర్వే కోసం తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాల నుంచి 500కు పైగా నమూనాలను సేకరించినట్లు తెలిపారు. ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 30 వరకు దాదాపు 60,000 శాంపిల్స్ సేకరించి ఈ ఫలితాలను విడుదల చేసినట్లు లోక్ పోల్ సంస్థ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని పేర్కొంది. బీఆర్ఎస్‌తో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ స్వల్ప ఓట్ల మెజార్టీ సాధిస్తుందని తెలిపింది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉండటం అధికార పార్టీకి మైనస్‌గా మారనున్నట్లు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపైనే కాకుండా సీఎం కేసీఆర్ పైనే వ్యతిరేకత ఉండటం బీఆర్ఎస్‌కు ఇబ్బందిగా మారినట్లు పేర్కొంది. బీజేపీ పార్టీని ఓటర్లు సీరియస్‌గా తీసుకోకపోవడంతో కాషాయ పార్టీ ఎన్నికల రేసులో లేదని తేల్చి చెప్పింది. ఇక, ఎంఐఎం పార్టీ ఓల్డ్ హైదరాబాద్‌లో తన పట్టు నిలుపుకుంటుందని తెలిపింది.





## సమ ఉజ్జీలతోనే మా పోటీ.. మరుగుజ్జులతో కాదు

### కేసీఆర్ ముందు రేవంత్, కిషన్ కుప్పిగంతులు

### గెలిచిన సీట్లతో రేవంత్ రెడ్డి బీజేపీలో చేరతాడు

### తీగలు పట్టుకోండి.. కరెంట్ ఉందో లేదో తెలుస్తుంది

### హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు

### 24 గంటల నీటి సరఫరా నా కల.. నెరవేరుస్తాం

### కాంగ్రెస్‌వి దింపుడు కల్లం గ్యారెంటీలు: కేటీఆర్?

**హైదరాబాద్, అక్టోబరు 5:** రైతుల ఆదాయం డబుల్ చేస్తానని చెప్పిన ప్రధాని మోదీ.. ఆ పని చేశారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రైతు ఆదాయం డబుల్ కావాలంటే నోటి మాటలు, ఊకదంపుడు ఉపన్యాసాలతో కాదని ధ్వజమెత్తారు. తెలంగాణలో తప్ప ఇతర రాష్ట్రాల్లో రైతుల కష్టాలు డబుల్ అయ్యాయని, అక్కడ రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ ఇవ్వలేని దుస్థితి ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గ్రేటర్ హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడతామని, పేదలకు సంబంధించిన ఏ కార్యక్రమమైనా ఆయన ఓకే - మిగతా 2వ పేజీలో

## హంగ్ వస్తే టీఆర్ఎస్‌కు బీజేపీ సపోర్టు చేస్తామన్నారు: రేవంత్



**హైదరాబాద్, అక్టోబరు 5:** 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే బీజేపీ టీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తుందని లక్ష్మణ్? చెప్పారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ, కేసీఆర్ లు మొదట్నుంచి ఒకటేనని స్పష్టం చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు పార్టీలు ఒకరికి ఒకరు అంతర్గతంగా సహకరించు కుంటూ కాంగ్రెస్ పార్టీని దెబ్బ తీయడానికి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. గత రెండు రోజుల నుంచి ప్రధాని మోదీ, - మిగతా 2వ పేజీలో




## తెలంగాణలో 22 లక్షలకు పైగా ఓట్ల తొలగింపు: సీఈసీ



**హైదరాబాద్:** తెలంగాణలో 2022-23 ఏడాదిలో 22 లక్షలకుపైగా ఓట్లను పరిశీలించి తొలగించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వెల్లడించింది. శాసనసభ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన ముగిసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ (సీఈసీ) ఇతర కమిషనర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆయన వెల్లడించారు. "తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభపరిణామం. సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నాం. యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసనీయం. రాష్ట్రంలో 2022 - 23 ఏడాదిలో 22 లక్షలకుపైగా ఓట్లను పరిశీలించి తొలగించాం. ఏకపక్షంగా ఓట్లను తొలగించలేదు. ఫామ్ అందిన తర్వాతే తొలగించాం. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యాం. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయి. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరగొచ్చని కొన్ని పార్టీలు ఆందోళన చెందాయి. బుధవారం ఓటర్ల తుది జాబితా కూడా వెల్లడించాం. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించాం. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 18 - 19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో తొలిసారిగా 80 ఏళ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 35,356 ఉండగా.. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉంది. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం" అని రాజీవ్‌కుమార్ వివరించారు.

## బీఆర్ఎస్‌కు డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి గుడ్ బై!

### నేడు ఢిల్లీలో అగ్రనేతల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### ఎమ్మెల్సీ కసిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ కూడా..

**పరిగి/ఆమనగల్లు, అక్టోబరు 5:** వికారాబాద్ డీసీసీ బీ చైర్మన్ బి.మనోహర్‌రెడ్డి (బీఎంఆర్) బీఆర్ఎస‌కు షాక్ ఇచ్చారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన ఆయన శుక్రవారం కాంగ్రెసలో చేరుతున్నారు. బీఎంఆర్ పరిగి అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. అయితే సిటింగ్ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికే టికెట్ ఇస్తామని పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటిం చడంతో అసంతృప్తితో ఉన్నారు. ఈక్రమంలోనే కాంగ్రెసలో చేరేందుకు ఆయన పావులు కదిపారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ బీఎంఆర్‌కు తాండూరు టికెట్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది. శుక్రవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సమక్షంలో బీఎంఆర్ కాంగ్రెసలో చేరతారని సమాచారం. కాగా, ఇక ఇప్పటికే బీఆర్ఎసను వీడిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్ కూడా శుక్రవారం కాంగ్రెసలో చేరనున్నారు. వారితో పాటు ఆమనగల్లు ఎంపీపీ అనితా విజయ్, కడ్తాల ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కూడా కాంగ్రెసలో చేరేందుకు ఢిల్లీ వెళ్తున్నారు.

## బడిపిల్లలకు నేటి నుంచే సీఎం బ్రేక్‌ఫాస్ట్




### నియోజకవర్గానికో పాఠశాలలో ప్రయోగాత్మకంగా అమలు

### ఖమ్మంలో ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ

### నిరవధిక సమ్మెలో మధ్యాహ్నభోజన వర్కర్లు

### అల్పాహారం వండేందుకు సిబ్బంది కరువు

2లో

### అల్పాహారం వండేదెవరు?

రాష్ట్ర ప్రభుత్వం నేటినుంచి పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం అమలు చేయాలని నిర్ణయించినప్పటికీ అల్పాహారం వండేందుకు వర్కర్లు విధుల్లో లేకపోవడంతో టిఫిన వండేది ఎవరనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మధ్యాహ్నభోజన వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం గత నెల 28నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఫలితంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రారంభం కానున్న అల్పాహారం పథకంలో వంట చేసే సిబ్బంది కరువయ్యారు. అయితే తాత్కాలిక ఎవరితోనైనా వంటచేయించి పథకాన్ని ప్రారంభించాలని విద్యాశాఖాధికారులు నిర్ణయించారు. ఓ వారంరోజులు ఏదోలా అల్పాహారం అందిస్తే 13 నుంచి పాఠశాలలకు దసరా సెలవులు రానుండటంతో కొంత ఉపశమనం కలగనుంది. అయితే మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె విరమిస్తేనే సెలవుల తరువాత ఈ పథకం సజావుగా కొనసాగే అవకాశముంది.

### ఎంపికైన పాఠశాలలు

- ఖమ్మం జడ్పీహైస్కూల్, రోటరీనగర్
- పాలేరు జడ్పీ హైస్కూల్, జలగంనగర్
- మధిర జడ్పీ హైస్కూల్, కంభంపాడు
- వైరా ప్రాథమిక పాఠశాల, వైరా
- సత్తుపల్లి ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి
- అశ్వారావుపేట ఎంపీపీఎస్, బీసీ కాలనీ
- భద్రాచలం ఎంపీపీఎస్, భద్రాచలం
- కొత్తగూడెం ఎంపీపీఎస్,
- ఇందిరా కాలనీ,
- లక్ష్మీదేవిపల్లి మండలం
- పినపాక యూపీఎస్, జగ్గారం
- ఇల్లెందు ఎంపీపీఎస్, స్టేషనబస్తీ

## దమ్ముంటే కేటీఆర్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి

### ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్

### కేటీఆర్‌కున్న అర్హత కేసీఆర్ కొడుకు కావడమేనని వ్యాఖ్య

### లేకుంటే ఆయన్ను కుక్కలు కూడా పట్టించుకోవని ధ్వజం

### కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తే రాష్ట్రానికి శ్రీలంక గతేనని హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబరు 5:** సీఎం కేసీఆర్‌కు దమ్ముంటే అజయ్‌రావు (కేటీఆర్)ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సవాల్ చేశారు. కేసీఆర్ ఈ ప్రకటన చేసిన మరుక్షణం సగం మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయటకు రావడం ఖాయమని తేల్చిచెప్పారు. "కేటీఆర్‌కున్న అర్హత.. కేసీఆర్ కొడుకు కావడమే.. లేకపోతే ఆయన్ను కుక్కలు కూడా దేకవు (పట్టించుకోవు)" అని నిప్పులు చెరిగారు. కేటీఆర్‌కు అహంకారం తలకెక్కిందని ఆపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే అంటున్నారని సంజయ్ పేర్కొన్నారు. "ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకున్న మీ చరిత్ర మాకు తెలువదా? వేల కోట్లు ఎట్ల వచ్చినయి? - మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ దాడులు

**హైదరాబాద్, శంషాబాద్, అక్టోబరు 5:** హైదరాబాద్‌కు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే ఇంట్లో గురువారం ఆదాయపన్ను(ఐటీ) శాఖ దాడులు జరిగాయి. నగరం, శివార్లలోని చిట్‌ఫండ్ కంపెనీల లక్ష్యంగా 100 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు.. మొత్తం 14 చోట్ల తనిఖీలు జరిపాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, ఎల్లారెడ్డిగూడ, యూసుఫగూడ, కేపీహెచ్‌బీ కాలనీ, శంషాబాద్ తదితర చోట్ల చిట్‌ఫండ్ కంపెనీల వ్యాపారులు, కాంట్రాక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. ఎమ్మెల్యేతోపాటు.. ఎల్లారెడ్డిగూడలో ఉండే ఆయన సోదరుడు వజ్రనాథ్, వ్యాపారవేత్తలు ప్రసాద్, కోటేశ్వరరావు నివాసాలు, వారికి సంబంధించి కంపెనీ కార్యాలయాల్లో తనిఖీలు కొనసాగాయి. కూకట్‌పల్లిలోని ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్స్, యూసుఫగూడలోని పూజాకృష్ణ చిట్‌ఫండ్స్, శంషాబాద్‌లోని ఈకాం కంపెనీ మేనేజర్ రఘువీర్ ఇంటిలోనూ ఐటీ బృందాలు సోదాలు జరిపాయి. కొంత మంది కాంట్రాక్టర్ల ఇళ్లలోనూ సోదాలు జరిగినట్లు సమాచారం.

## టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా ముత్తిరెడ్డి.. రైతు బంధు చైర్మన్‌గా రాజయ్య..!



**హైదరాబాద్, అక్టోబరు 5:** టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని సీఎం కేసీఆర్ నియమించారు. తెలంగాణ రైతు బంధు చైర్మన్‌గా తాటి కొండ రాజయ్యను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకా రాష్ట్ర ఎంబీసీ చైర్మన్‌గా నందికంటి శ్రీధర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేశ్ నియమితులయ్యారు. వీరి నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది.

## దమ్ముంటే కేటీఆర్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎవరిని ముంచి సంపాదించిన్రు? 4 కోట్ల మంది బతుకులు బర్బాద్ చేసి సంపాదించడం న్యాయమా?" అని కేటీఆర్‌పై సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తనకు గురువు అని పేర్కొన్న ఆయన.. నెలరోజుల నుంచి ఎందుకు బయటకు రావడం లేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. కేటీఆర్‌పైనే తనకు అనుమానం ఉందన్నారు. "ఒక్క మోటరుతో పది లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే మొనగాడు కేసీఆర్.. నదులకు నడక నేర్పాడట.. ఇప్పుడు డాన్స్ చేయిస్తాడట... ఆయనో బడా ఇంజినీర్" అని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాపై కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ మంత్రులు, ప్రాజెక్టు డీపీఆర్‌లో నీటివాటా గురించి ఎందుకు చెప్పలేదని నిలదీశారు. కేసీఆర్ నెంబర్ వన్ తెలంగాణ ద్రోహి అని.. ఏపీ ప్రభుత్వ ఎంగిలి మెతులకు ఆశపడి, తెలంగాణకు రావాల్సిన వాటా వదలుకున్న వ్యక్తి అని.. ఏపీతో ఆయన కుమ్మక్కు కావడం వల్లే ట్రైబ్యునల్‌కు కొత్త విధివిధానాల ఖరారులో ఆలస్యమైందని విమర్శించారు. దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కారణం కేసీఆరేనని మండిపడ్డారు. సుప్రీంలో దాఖలు చేసిన కేసును తొమ్మిదేళ్ల కిందటే కేసీఆర్ విత్‌డ్రా చేసుకుని ఉంటే దక్షిణ తెలంగాణ ఈపాటికే సస్యశ్యామలమై ఉండేదని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు పొరపాటున మళ్లీ అధికారమిస్తే శ్రీలంకకు పట్టిన దుర్గతే తెలంగాణకు తప్పదని సంజయ్ హెచ్చరించారు. శ్రీలంకలో కుటుంబ పాలనతో ఆదేశం ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని.. ఇక్కడ ఆ దుస్థితి రావొద్దంటే బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని సంజయ్ పేర్కొన్నారు.

## హంగ్ వస్తే టీఆర్ఎస్‌కు బీజేపీ సపోర్టు చేస్తామన్నారు: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్ మాటలను నిశితంగా పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గడిచిన 9 ఏళ్లలో మోడీ తీసుకున్న ప్రతి నిర్ణయానికి కేసీఆర్ మద్దతు ఉన్నది అనే విషయం పార్లమెంట్ రికార్డులను తిరగేస్తే అర్థమవుతుందన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య పొత్తు కుదిరిందని సీట్ల సర్దుబాటు కూడా జరిగిందని వ్యాఖ్యానించారు. బీఆరెస్ 9 స్థానాల్లో, బీజేపీ 7 స్థానాల్లో, ఎంఐఎం 1 స్థానంలో పోటీ చేసే వీలుగా సీట్ల పంపకం జరిగిందన్నారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడానికి బీఆర్ఎస్, బీజేపీ వ్యూహంలో భాగమేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధాన్ని నిజామాబాద్ సాక్షిగా మోదీ ఒప్పుకున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అంటే బీజేపీ రిస్తేదార్ సమితి అని మా నాయకుడు రాహుల్ గాంధీ ముందే చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కు మద్దతు పై ఎంఐఎం పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## "మీ దోస్త్ సంతోష్ వచ్చిండంటగా.. మరీ అరెస్ట్ చేస్తారా..?" సీఎంకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇవాళ ట్విట్టర్ వేదికగా సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొర పెట్టుకున్నది యాదికున్నదా? అని ప్రశ్నించారు. 'అదే తెలంగాణలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఇద్దరు తోడు దొంగలు ఆడిన నాటకం గుర్తొచ్చిందా? ఆ కేసుకు ఏడాది కావొస్తున్న శుభ సందర్భంలో.. మీ సర్కారును కూలదోస్తామన్న కుట్రదారు బీజేపీ జనరల్ సెక్రటరీ బీఎల్ సంతోష్ హైదరాబాద్ వచ్చిండటగా.. ఇన్నాళ్లు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటిరి.. మరి ఇప్పుడైనా ఆయనను అరెస్టు చేసే దమ్ముందా? ఆ కట్టుకథను ప్రజలు మర్చిపోతారులే అని అతిథ్యమిస్తారా? లేక సిట్‌ను నిద్రలేపి అరెస్టైనా చేస్తారా? తెలంగాణ చూస్తోంది.. మీ సమాధానం కోసం..!!' అంటూ సవాల్ చేశారు.

నేటి నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు లేకపోవడం వల్ల, వేసిన వరి పంట దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని ఆ ప్రాంతాల రైతాంగం, శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

### ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 5:** కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు లేకపోవడం వల్ల, వేసిన వరి పంట దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని ఆ ప్రాంతాల రైతాంగం, శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం సీఎం కేసీఆర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ వాటా కింద కృష్ణా జలాల్లో మన వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని నిర్ణయించారు. మరో 20 రోజుల తర్వాత మరో తడి కోసం నీటిని విడుదల చేయనున్నట్టు సీఎం తెలిపారు.

# బీజేపీవి నీచ రాజకీయాలు

- ఎరుకల జాతికి ఎమ్మెల్సీ ఇస్తే గవర్నర్ తిరస్కరించారు
- తమిళిసై తీరుపై మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- రూ.60 కోట్లతో ఎరుకల సాధికారిత పథకం ప్రారంభం



**మెదక్, సిద్దిపేట టౌన్, అక్టోబరు 5:** గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని బీజేపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఎరుకల జాతికి చెందిన సత్తయ్యకు ఎమ్మెల్సీ పదవిని తిరస్కరించిన గవర్నర్ తమిళిసైపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో యూపీలో ఓ నీతి తెలంగాణలో మరో నీతి పాటిస్తారా? అని నిలదీశారు. ఈ మేరకు మెదక్ కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎరుకల సాధికారిత పథకాన్ని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి హరీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఎరుకల జాతి మొత్తం బీఆర్ఎస్ వెంట ఉంటుందనే సత్తయ్యకు పదవిని తిరస్కరించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ పదవికి ఎరుకల నుంచి ఒకరిని విశ్వబ్రాహ్మణుల నుంచి ఒకరిని బీఆర్ఎస్ నామినేట్ చేయడం గవర్నర్‌కు నచ్చలేదని విమర్శించారు. ఎరుకల, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాల వారు బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎరుకల అభ్యున్నతి కోసమే ఎరుకల సాధికారిత పథకాన్ని తీసుకొచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ పథకానికి రూ.60 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ పథకం కింద ఎరుకలకు సొసైటీలు స్లాటర్ హౌజ్‌లు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామని, ఆన్‌లైన్ వ్యాపారంలో మెళకువలు నేర్పిస్తామని చెప్పారు. సొసైటీల ద్వారా పెంచిన పందులను తరలించడానికి, పంది మాంసం ఎగుమతికి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. చంద్రబాబు హయాంలో పందులను నిషేధిస్తే.. ఇప్పుడు ప్రజలంతా ఆయననే పక్కనపెట్టారని చెప్పారు. జైలులో ఉన్న చంద్రబాబు కోసం మాట్లాడం సరికాదన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ అంతరిస్తున్న కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ వినూత్న పథకాలను తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా, సిద్దిపేటలో కొత్తగా నిర్మించిన వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని మంత్రి హరీశ్‌రావు గురువారం ప్రారంభించారు. వైద్య విద్యలో సీఎం కేసీఆర్ విప్లవం సృష్టిస్తున్నారని, సిద్దిపేట ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుతాయని ఈ సందర్భంగా అన్నారు.

# సమ ఉజ్జీలతోనే మా పోటీ.. మరుగుజ్జులతో కాదు

(మొదటి పేజీ తరువాయి)

అంటారని, ఎన్ని నిధులైనా ఖర్చు పెడతారని వ్యాఖ్యానించారు. వికారాబాద్‌లో రూ.173 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు గురువారం ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాల వద్ద దేశంలోనే అత్యాధునిక, ఆటోమేషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో 40 ఎకరాల్లో రూ.246 కోట్లతో నిర్మించిన విజయ డెయిరీ మెగా ప్లాంట్‌ను ప్రారంభించారు. కేపీహెచ్‌బీలో రూ.19 కోట్లతో చేపట్టనున్న రంగధాముని చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు కట్టపై రూ.9 కోట్లతో అభివృద్ధి చేసిన పార్కును ప్రారంభించారు. అక్కడే ప్రగతి నివేదన సభ నిర్వహించారు. ఆయా సందర్భాల్లో కేటీఆర్ మాట్లాడుతూ.. "కేసీఆర్ అమలు చేసే వరకు గత 75 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి అయినా ఇంటింటికీ మంచినీరు, రైతుకు పెట్టుబడి, రైతు బీమా ఇవ్వాలని ఎందుకు ఆలోచించలేదు.

ఇలాంటి ఆలోచనలు కాంగ్రెస్, బీజేపీ పుర్రెలకు ఎందుకు రాలేదు? ఎన్నికల్లో పోటీ వ్యక్తుల మధ్య కాదు. పార్టీలు, సిద్ధాంతాల మధ్యే ఉంటుంది. ఎవరితో రాష్ట్రానికి మేలు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి" అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుంటే, హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేసినట్లు రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి తమ పైశాచిక ఆనందం కోసం నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సంక్రాంతి గంగిరెద్దుల మాదిరి కాంగ్రెస్, బీజేపీ నాయకులు హామీల మీద హామీలు గుప్పిస్తారని, ఆకాశంలో ఉన్న చందమామను కూడా తీసుకు వస్తామంటూ ఆగమయ్యేలా చెప్పే వారి మాటలు నమ్మవద్దని, రాష్ట్రానికి ఎవరితో మేలు జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. "కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ సరఫరా బాగైందని మేం చెబుతుంటే, కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాత్రం 24 గంటల కరెంట్ ఎక్కడుంది? అంటున్నారు. కోమటిరెడ్డికి వికారాబాద్ నుంచి బంపర్ ఆఫర్ ఇస్తున్నాం. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు మా ఖర్చులతోనే 100 బస్సులు ఏర్పాటు చేసి బిర్యానీ కూడా పెడతాం. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కిందిస్థాయి కాంగ్రెస్, బీజేపీ నాయకులందరూ రావాలి. ఏ జిల్లాలో ఏ ఊరికి.. ఏ సమయానికి వెళ్తారో మీకే వదిలేస్తున్నాం. వెళ్లిన తర్వాత అందరూ వరుసగా కరెంట్ తీగలు గట్టిగా పట్టుకుంటే కరెంట్ వస్తుందో లేదో మీకే తెలుస్తుంది. దాంతో, దేశానికి పట్టిన దరిద్రం, తెలంగాణకు పట్టిన పీడ పోతుంది" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెసకు ఒక్క చాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని, భూమి పుట్టినప్పుడు పుట్టిన కాంగ్రెసకు ప్రజలు ఇప్పటి వరకు 11 చాన్స్‌లు ఇచ్చి గెలిపిస్తే.. అప్పుడేం పీకారని కేటీఆర్ ప్రశ్నించారు.

> "పోటీ అంటే సమ ఉజ్జీలతో ఉంటుంది. రాజకీయ మరుగుజ్జులతో కాదు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ఒకవైపు.. రాజీనామా చేయమంటే పారిపోయిన కిషన్ రెడ్డి ఇంకోవైపు, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి మరోవైపు.. వీళ్లా బీఆర్ఎస్‌కు పోటీ? కేసీఆర్ ముందు వారు రాజకీయ మరుగుజ్జులు, పిగ్మీలు. - మంత్రి కేటీఆర్

### మోదీ అయినా... ఎవరైనా భయపడం

మోదీ అయినా, మరెవరైనా భయపడేది లేదని, మతం పేరిట రాజకీయం చేసే చిల్లర పార్టీ బీఆర్ఎస్ కాదని కేటీఆర్ అన్నారు. మొనగాడులాంటి కేసీఆర్ ఉండగా, సీట్లు అమ్ముకునే వారు, ఓట్లు కొనుక్కునే ఢిల్లీ, గుజరాత్ గులాంలు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. కడుపులో పెట్టుకుని చూసుకునే కేసీఆర్‌ను కాపాడుకుందామా, మాట్లాడితే ఢిల్లీ వైపు చూసే సన్నాసులను గెలిపించుకుందామా ఆలోచించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### 24 గంటల నీటి సరఫరా నా కల

హైదరాబాద్ నగరంలో ఇప్పుడు రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని, రోజూ నీళ్లు రావాలన్నది తన కల, సీఎం ఆదేశమని, ముమ్ముందు 24 గంటలూ నీళ్లు వస్తాయని కేటీఆర్ తెలిపారు. పై పై మెరుగులు కాకుండా విశ్వనగరం కావాలంటే అన్ని హంగులు ఉండాలని, ఇప్పటి వరకు 50 శాతం పనులు జరిగాయని, మరో సగం చేయాల్సి ఉందని చెప్పారు. ఎర్ర తివాచీ పరిచి ఐటీ కంపెనీలు, పరిశ్రమలను ఆకర్షిస్తే ఇదంతా సాధ్యమవుతుందని చెప్పారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, శుక్రవారం నుంచి పాఠశాలల్లో కేసీఆర్ అల్పాహార పథకం ప్రారంభమవుతుందని తెలిపారు.

### రేవంత్ రెడ్డి ఆరెస్సెస్ వ్యక్తి

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరేందర్‌సింగ్ సోనియాగాంధీ వద్దకు వెళ్లి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఆర్ఎస్ఎస్ వ్యక్తి రేవంత్ రెడ్డిని నియమిస్తే కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకు వెళుతుందని ప్రశ్నించారని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెసకు గాడ్సేలా ఉన్న రేవంత్ రెడ్డి బీజేపీకి బీ టీమ్‌గా పని చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో పదో.. పన్నెండో సీట్లు వస్తే రేవంత్ రెడ్డి వారిని తీసుకుని బీజేపీలో చేరతాడని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సింగిల్‌గానే ఉంటామని, సింగిల్‌గానే ఘన విజయం సాధిస్తామని అన్నారు. కాంగ్రెసది దింపుడు కల్లం ఆశ అని, మనిషి చనిపోతే మధ్యలో దింపి తిరిగి లేస్తాడేమోనన్న ఆశతో శవం చెవిలో ఐదారు మాటలు చెప్పినట్టుగా కాంగ్రెసోళ్లు ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజల ముందుకు తెచ్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమేనని, పరిశ్రమలకు పవర్ హాలీడే, వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్తు దిక్కువుతుందని అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోకు తాతలాంటి మ్యానిఫెస్టోను కేసీఆర్ రూపొందిస్తున్నారని తెలిపారు. విజయ డెయిరీని భవిష్యత్‌లో మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు.

### కేటీఆర్ సభలో ఆశాల నిరసన

షాద్‌నగర్ సభలో కేటీఆర్ ప్రసంగిస్తుండగా ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. పోలీసులు వారిస్తున్నా.. నినాదాలు చేయడం మానుకోలేదు. దీంతో మంత్రి కేటీఆర్ కల్పించుకుని.. "ఆశాలకు ఆశ ఉండాల్సిందే.. తప్పులేదు కానీ, దేశంలో ఎక్కడా లేని విధంగా గౌరవ వేతనం ఇస్తున్నాం. తిరిగి కేసీఆర్‌ను గెలిపించుకోండి.. మీ సమస్యలు తీరతాయి" అని అన్నారు.

## కేసీఆర్, ఎర్రబెల్లి అధికార దుర్వినియోగం

### వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలి

### సూర్యాపేటలో విపక్ష నాయకులపై పోలీసు నిర్బంధం

### జానయ్య యాదవ్‌ను చంపేందుకు మంత్రి జగదీశ్ కోటి సుపారీ: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**చౌటుప్పల్ టౌన్/నకిరేకల్, అక్టోబరు 5:** అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో నిర్వహించిన బీఎస్పీ జెండా పండుగలో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో, నకిరేకల్ నీలి గర్జన సభలో ఆయన మాట్లాడారు. రెండు, మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున బీఆర్ఎసకు అనుకూలంగా ఉన్న గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ పథకాలకు నిధులు విడుదల చేయాలని, సమస్యగా ఉన్న గ్రామాల్లో లబ్ధిదారుల జాబితా విడుదల చేసి వదిలేస్తే చాలు... వారే కొట్లాడుకుంటారని కలెక్టర్లు, జడ్పీ సీఈవోలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో దయాకర్‌రావు వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే ఇలా చేస్తున్నామని మంత్రి చెప్పకనే చెప్పారన్నారు. సూర్యాపేటలో పోలీసులను అడ్డం పెట్టుకుని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అట ఆడుతున్నారని, అక్కడ తీవ్రమైన పోలీసు నిర్బంధం కొనసాగుతోందన్నారు. సూర్యాపేటకు చెందిన డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌ను చంపేందుకు జగదీశ్ రెడ్డి కోటి రూపాయ సుపారీ ఇచ్చారని ఆరోపించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో సీఎం భారీ రిగ్గింగ్‌కు పాల్పడబోతున్నారని ఆరోపించారు.

## సింగరేణి కార్మికులకు దసరా కానుక

### 16న లాభాల వాటా 711 కోట్లు వారి ఖాతాల్లో జమ

### సగటున ఒక్కో కార్మికుడికి 1.53 లక్షలదాకా అందే అవకాశం

**హైదరాబాద్, కొత్తగూడెం, అక్టోబరు 5:** సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా కింద రూ.711.18 కోట్లను ఈ నెల 16న కార్మికుల ఖాతాలో జమచేయనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ గురువారం తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం లో సింగరేణి సాధించిన రూ.2,222.46 కోట్ల లాభాల్లో 32 శాతం వాటా కింద దసరాకు వారం ముందే చెల్లించనున్నట్టు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.53 లక్షల దాకా లాభాల బోనస్ అందనుందన్నారు. 2022-23 సింగరేణి సాధించిన నికర లాభం రూ.2,222 కోట్లలో (రూ.711.18 కోట్లు) లాభాల బోనస్‌గా కార్మికులకు చెల్లించాలని సీఎం కేసీఆర్ ఇటీవల ఆదేశించారు. 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు ఈ మేరకు వాటాగా ఇవ్వనున్నారు. భూగర్భ గని కార్మికులకు రోజుకు రూ.749.58 చొప్పున వారు పని చేసిన మొత్తం దినాలకు లెక్కగట్టి లాభా ల బోనస్‌గా చెల్లిస్తారు. ఓపెన్ కాస్ట్ గనులు, ఇతర సర్ఫేస్ శాఖల్లో పనిచ్చేస వారికి రూ. 627.41 చొప్పున చెల్లిస్తారు. వీరుకాకుండా మిగిలిన విభాగాలు, శాఖల్లో పనిచేసే వారికి రోజుకు రూ.578.69 చొప్పున వారు పనిచేసిన దినాలకు లెక్కించి చెల్లిస్తారు. ఇప్పటికే 11వ వేజ్‌బోర్డు బకాయిల కింద రూ.1,450 కోట్లు చెల్లించగా సగటున ఒక్కోకార్మికుడికి రూ.3.65 లక్షల వరకు అందగా.. లాభాల వాటా, దీపావళి బోనస్ కలిపి ఒక్కో కార్మికుడికి దాదాపు రూ.6 లక్షల దాకా అందే అవకాశం ఉంది.

## బడిపిల్లలకు నేటి నుంచే సీఎం బ్రేక్‌ఫాస్ట్

**ఖమ్మం ఖానాపురంహవేలి/కొత్తగూడెం కలెక్టరేట్/ఇల్లెందు, అక్టోబర్ 5:** ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం అందించేందుకు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ పథకాన్ని ఉమ్మడి జిల్లాలోని నియోజక వర్గానికో బడిలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. దీని కోసం ఇరు జిల్లాల విద్యాశాఖ యంత్రాంగం పూర్తి చేయగా.. ఖమ్మం కలెక్టర్ గౌతమ్ గురువారం జలగంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి అల్పాహార పథకం ఏర్పాట్లపై ఆరా తీశారు. ఇక శుక్రవారం ఉదయం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ గౌతమ్ కలిసి ఖమ్మంలోని రోటరీనగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ అల్పాహార పథకాన్ని ప్రారంభించను న్నాట్లు డీఈవో సోమశేఖర శర్మ తెలిపారు. అల్పాహారం అందించే బాధ్యతను అక్షయ పాత్రకు చెందిన హరేరామ హరే కృష్ణ సంస్థకు అప్పగించారని తెలిసింది.

# ప్రతి పల్లె అభివృద్ధికి ప్రతీక

- గల్లీ గల్లీలో సిసి రోడ్లు.. గడపగడపకు సంక్షేమ పథకాలు
- బ్రహ్మరథం పలికిన గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు..

వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు: సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అబ్బురపడేలా ప్రగతి సాధిస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాల కాలంలో 65 ఏళ్లలో సాధించని అభివృద్ధిని చేసి చూపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ పరిపాలన వికేంద్రీకరణ చేస్తూ బంగారు తెలంగాణ రూపకల్పన సాకారం చేశామని తెలిపారు.



పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామంలో మూడు కోట్ల 28 లక్షల రూపాయలు, ఐనోలు గ్రామంలో రెండు కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఇస్నాపూర్ సాయి తేజ కాలనీ ఒకకోటి 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని సాయి తేజ కాలనీలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన ఒక్క కోటి 30 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గల్లీలో సిసి రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు, నర్సరీలు, వైకుంఠధామాలు, ఇంటింటికి రక్షిత మంచినీరు మిషన్ భగీరథ ట్యాంకులు, మన ఊరు మనబడి ద్వారా ప్రతి పాఠశాలలో ఆధునిక వసతులు, డంపింగ్ యార్డులు, గ్రామ అవసరాల కోసం ట్రాక్టర్లు మంచినీటి ట్యాంకర్లు అందిస్తూ గ్రామీణ వ్యవస్థలో సరికొత్త విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు.

65 ఏళ్ల పాటు తెలంగాణను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కాంగ్రెస్ పార్టీ నేడు అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తూ ప్రజల వద్దకు ఓట్లు అడిగేందుకు వస్తోందని, ప్రజలు తమ ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ని మూడోసారి ఆశీర్వదించి మరింత అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉపేందర్, పద్మ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ బాలమణి ,ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి , వార్డు సభ్యులు, మరియు సాయి తేజ కాలనీ అధ్యక్షులు సునీల్ రెడ్డి కాలనీవాసులు, ప్రజలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరి శంభిపూర్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా కలిసిన నాయకులు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డ్ కౌన్సిలర్ సుంకరి శంభిపూర్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా షంభిపూర్ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో NMC ఫ్లోర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కార్పొరేటర్లు మేకల వెంకటేష్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,ఆగం రాజు ముదిరాజ్,సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్,ఆవుల జగదీష్ యాదవ్,NMC బిఆర్ఎస్ జాయింట్ సెక్రటరీ దండుగుల స్వామి,సీనియర్ నాయకులు,యువ నాయకులు, NMC బిఆర్ఎస్ నాయకులు, ఆయా డివిజన్ అధ్యక్షులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: శరత్ నాయక్



సికింద్రాబాద్, అక్టోబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల డిమాండ్స్ పై అఖిలపక్షాల మద్దతు కోసం గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఈ నెల 8 న ఓయూ పిజిఆర్ఆర్సిడిఈ ఆడిటోరియంలో నిర్వహించే ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శరత్ నాయక్ మాట్లాడుతూ, ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, తూటా,గిరిజన మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు పరిశోధక విద్యార్థులు, గిరిజన జాతి శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరవుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన బిడ్డలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, కోఆర్డినేటర్ మోహన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు రామారావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ, హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ చిరంజీవి నాయక్, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ముఖాముఖీ



సికింద్రాబాద్, అక్టోబర్ 5 : (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మూడో విడతలో ఎంపికైన లబ్దిదరులతో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం ముఖాముఖీ ని నిర్వహించారు. మూడో విడత డ్రా లో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1770 మందికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించారు. తూముకుంట, మురారి పల్లీ ప్రాంతాల్లో ఇళ్ళను కేటాయించిన ఈ లబ్దిదారులు లాలాపేట సమీపంలోని ప్రశాంతి నగర్ గ్రౌండ్ నుంచి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన ఆర్టీసీ బస్సుల్లో తరలి వెళ్ళారు. దళారీలను ఆశ్రయించరాదని, ఏదైనా సమాచారానికి సీతాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చున్ని సూచించారు. లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కెసిఆర్ కు, పద్మారావు గౌడ్ కు అనుకూలంగా నినాదాల హోరెత్తించారు. తమ సొంతింటి కల నెరవేరిందని పలువురు లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.



## క్రీడా కారులకు ప్రోత్సాహకాలు

సికింద్రాబాద్,అక్టోబర్ 5, (వాయిస్ టుడే ప్రతినిధి): ఔత్సాహిక క్రీడాకారులకు ప్రభుత్వం మంచి ప్రోత్సాహాన్ని అందిస్తోందని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన అయిదు మున్సిపల్ డివిజన్ల నుంచి జీ హెచ్ ఎం సీ క్రీడల విభాగం ఎంపిక చేసిన క్రీడా సంఘాలకు 'స్పోర్ట్స్ కిట్స్' పంపిణీ కార్యక్రమం గురువారం సితాఫలమండీ లోని ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పాల్గొని క్రీడా సంగాలకు కిట్లను అందించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు చెందిన క్రీడా కారులకు వివిధ సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాధికారి శ్రీనివాస్ గౌడ్, అధికారులు కుమార్, కృష్ణ, బీ ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగ శంభీపూర్ క్రిష్ణ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ కృష్ణ జన్మదిన వేడుకలు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు ఆశీర్వదించారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు వేల సంఖ్యల్లో తరలి వచ్చి కృష్ణ కి పుట్టనరోజు శుభాకంక్షలు తెలియజేశారు. అనంతరం యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : 130 సూరారం డివిజన్ పరిధిలోని కృషి కాలనీలో, జై భావాని నగర్ లో రూ.20లక్షలతో నూతనంగా చేపడుతున్నకమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కమ్యూనిటీ హాళ్లు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు నిధుల కొరత లేదని, ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్ అదనంగా అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతీ కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల చైర్మన్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, మహిళా నాయకురాలు, కాలనీ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.





## పిల్లలకు ఆత్మరక్షణ కోసం కరాటే

అంబర్ పేట్ అక్టోబర్ 05 (వాయిస్ టుడే) పిల్లలకు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో దోహదపడుతుందని ప్రముఖ కరాటే మాస్టర్ కళ్యాణ్ గౌడ్ అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే క్రీడల్లో రాణించినప్పుడే మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ముంబైలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023లో అంబర్పేట్ కి చెందిన 20మంది చిన్నారులు ఛాంపియన్స్ గా నిలిచారు. ముంబై అందేరి స్పోర్ట్స్ గ్రౌండ్ లో 2వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ లో ఆరు దేశాలు పాల్గొన్నాయి. ఎంతో కాలంగా శిక్షణ పొంది నైపుణ్యం ఉన్న విదేశీలపై నగరానికి చెందిన చిన్నారులు సత్తా చాటారు. కరాటే మాస్టర్లు కళ్యాణ్ గౌడ్, విక్కీ ల వద్ద శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తొమ్మిది గోల్డ్ మెడల్స్, ఆరు సిల్వర్ మెడల్స్, ఏడూ కాంస్య పథకాలు సాధించారు. గత 15 సంవత్సరాల నుంచి అంబర్ పేట్ గ్రౌండ్ లో ఎంతో మందికి కరాటే శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి దేశ స్థాయిలో పథకాలు సాధించిచే దిశగా కళ్యాణ్ మాస్టర్, విక్కీ మాస్టర్ లు పిల్లలను ప్రోత్సహిస్తున్నారు.

### 3వ విడుతలో రెండవ భాగంగా

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : దుండిగల్ లో మూడో విడత డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి కార్యక్రమానికి ఈ రోజు హోమ్ శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె పి వివేకానంద్ తో కలిసి ఇండ్లు పట్టాల పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని చేపట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. పేదరిక నిర్మూలన సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.

పేద ప్రజలు ఎంతో సంతోషంగా బతకాలి, సొంత ఇంటి కలను నెరవేర్చాలనే సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు జిహెచ్ఎంసి పరిధిలో ఎంతో విలువైన స్థలాల్లో ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని. అందులో భాగంగా నేడు 3వ విడుత లో రెండవ భాగంలో ర్యాండమైజేషన్ పద్ధతిలో లక్కీ డ్రా ద్వారా ఎంపీనకైనా కుత్బుల్లాపూర్ లబ్ధిదారులకు ఇండ్ల పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ శ్యామ్ ప్రసాద్, జోనల్ కమీషనర్ మమత, నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్ లు, కార్పొరేటర్ లు, మున్సిపల్ డివిజన్ల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులూ, మహిళా నాయకులూ, లబ్ది దారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్‌లో 2550 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన హోం మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

# ఎంబీసీ చైర్మన్ పదవి ఎంబీసీ కులాల వారికే ఇవ్వాలి

**ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ నరహరి**

సికింద్రాబాద్,అక్టోబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సంచార ఎంబీసీ 36 కులాలకు చెందిన వారికే రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాలుగా సంచార జాతులు అత్యంత వెనకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశం రాష్ట్రంలో సంచార జాతులు స్థితిగతులు మారలేదని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మా జాతులపై పూర్తి అవగాహనతో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంచార జాతులలో ఉన్న 36 కులాల ఒక్కే గొడుగు కిందికి తెచ్చి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంచార జాతులకు సముచితమైన స్థానం కల్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంచార జాతులకు అందుతుండడం సంతోష కరమన్నారు, జాతుల స్థితిగతులు సామాజిక కోణం అంకితభావంతో 36 కులాలు జాతుల పట్ల పనిచేస్తున్న వారికే ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరారు. ఈ కులాలకు సంబంధం లేకుండా ఇతరులకు ఇస్తే మళ్లీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి ఈ కులాలకు చెందిన వ్యక్తికే చైర్మన్ పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.








# అభివృద్ధి సంక్షేమాన్ని చూడడండి!

# మరోసారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.టి.రామారావు

కూకట్ పల్లిబీ అక్టోబర్ 5(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గం పరిధిలోని డివిజన్ల వారీగా గత 45 రోజులు పాదయాత్ర నిర్వహించి పలు సమస్యలకు పరిష్కారించారు. ఈ సందర్భంగా కె.పి.హెచ్.బి కాలనీలో గురువారం జరిగిన ప్రగతి నివేదన సభకు ముఖ్య అతిథిగా ఐటీ, పురపాలక శాఖ మంత్రి హాజరై మంత్రి కెటిఆర్ కూకట్‌పల్లి నియోజకవరగంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్ళలో హైదరాబాద్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి చేశామని, సూపర్ స్టార్ రజనీకాంత్ హైదరాబాద్ లో తిరిగితే నేను అమెరికాలో ఉన్నానా, హైదరాబాద్ లో ఉన్నానా అని ఆశ్చర్యపోయారంటే ఎంతగా అభివృద్ధి జరిగిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి ప్రతిపక్ష పార్టీలకు కనిపించక పోయినా, బయట నుండి వస్తున్న వారికి మాత్రం అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త, నేడు కరెంట్ పోతే వార్త. భారత దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం ఇవ్వని ఉచిత విద్యుత్ ను రైతులకు అందిస్తున్న ఘనత కేసీఆర్ దే అన్నారు.

మంచి నీటి కష్టాలను పరిష్కరించుకుని, రానున్న 2050 వరకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. హైదరాబాద్ లో ఇంటింటికీ రోజు 24 గంటలు నీరు ఇవ్వాలనేది కేసీఆర్ కల సాకారమ యిందన్నారు. హైదరాబాద్ విశ్వ నగరంగా మార్చటం కోసం ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. తలసరి ఆదాయంలో భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ 1 స్థానానికి చేరుకుని, 300 శాతం ఐటి రంగం పెరిగిందన్నారు. వ్యాక్సిన్ల తరయారీకి మనం కేంద్రంగా మారిపోయామని, సంవత్సరానికి 6.5 లక్షల మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో చదివిస్తున్నా మని తెలిపారు. హైదరాబాద్ ను కాపాడుకుంటేనే అభివృద్ధి ఉంటుందని, హైదరాబాద్ పై చిన్న ఈగ వాలినా మనం అందరం నష్టపోతామని తెలిపారు. ఇప్పటికే కూకట్‌పల్లి ఎమ్మెల్యే అధ్వర్యంలో కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, లక్ష బెడ్ రూం ఇళ్ళను విడతల వారీగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కేటాయిస్తున్నామని, మరో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్ళను కట్టించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి నిర్మిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో అరచేతిలో స్వర్గం చూపెడుతున్నారని, ఢిల్లీ నుండి, వేరే రాష్ట్రాల నుండి వచ్చే పెద్దలు కేసీఆర్ ను ఓడించాలని అంటున్నారు. కేసీఆర్ ను ఎందుకు ఓడించాలి! అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకా? ఆంధ్రప్రదేశ్ లో రాజధాని నిర్మాణానికి, తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోడీ ఇచ్చింది గుండు సున్నా అని, రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు గుండు సున్నా ఇవ్వాలన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనం తీసుకొచ్చి ప్రతి ఒకొక్కరికీ రూ.15 లక్షలు తమ ఖాతాలో వేస్తామని చెప్పి, ఆ సొమ్మును అదానీకి దోచి పెడుతున్నారని తెలిపారు. ఆరు దశాబ్దాలలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే, ఏమి చేయలేదు..అటువంటి పార్టీని నమ్ము దామా? ఆలోచించండని, పేదల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించండని కోరారు.



## పీజీ విద్యార్థులకు హాస్టల్ వెంటనే ప్రారంభించాలని విసికి వినతిపత్రం

సికింద్రాబాద్ అక్టోబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి):ఉస్మానియా యూనివర్సిటీ లో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం పూర్తి అయినా ఇంకా స్కాలర్షిప్స్ విడుదల కానీ కారణంగా హాస్టల్ రెన్యువల్ చేయడానికి పెద్ద బారం అవుతుందనీ. ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుతున్న విద్యార్థులు పేద, మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చినవారనీ, ఇప్పటికిప్పుడు అంత పెద్ద మోతాదుల్లో మేస్ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనీ. అందరు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మేస్ రెన్యువల్ ఫీజులను 3000వేల రూపాయిలు కట్టించుకొని వీలైనంత తొందరగా హాస్టల్ ప్రారంభించాలని ఏబీవీపీ ఓయూ శాఖ కోరుతూ వినతిపత్రం అందించారు. మిగతా బకాయిలను అకడమిక్ ఇయర్ చివరిలో చెల్లిస్తామని తెలిపారు. దానికి వీసి సానుకూలంగా స్పందించి వెంటనే ప్రిన్సిపల్స్ తో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరించి హాస్టల్స్ ప్రారంభిస్తామన్నారు.

## ముదిరాజ్‌ల హక్కుల కోసం పోరాటం



వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు: రాష్ట్రంలో ముదిరాజ్‌లు అంతా ఒకేతాటిపైకి వచ్చి తమ హక్కులకోసం పోరాటం చేస్తున్నారని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, చేవెళ్ల పట్టణంలో పండగసాయన్న విగ్రహావిష్కరణకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి నాయకులు పులిమామిడి రాజు, కాసాని వీరేష్, లల్లు ముదిరాజ్,బిత్తిరి సత్తి, దగడ్ సాయి గార్లతో కలిసి హాజరైన నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముదిరాజ్‌లు రాజ్యాధికారం కోసం ఏకమై పోరాటానికి సిద్ధం అవుతున్నారని తెలిపారు. పార్టీలు గుర్తించకపోవడంతో నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ముదిరాజ్‌లకు అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్వతంత్రంగా పోటీకి దిగి వారి బలాన్ని నిరూపించుకుంటామని హెచ్చరించారు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నివేదన సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బాలానగర్ : అక్టోబర్ 5(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో గురువారం నిర్వహించనున్న ప్రగతి నివేదన సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో 20 బస్సులలో మహిళా కార్యకర్తలతో మరియు భారీ బైక్ ర్యాలీతో సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 45 రోజులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 9 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలపటానికి పురపాలక మంత్రి కేటీఆర్ ముఖ్య అధితిగా విచ్చేస్తున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో సీఎం కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావుని బలపరిచి అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు.

# ప్రతి క్రీడా ప్రాంగణానికి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- గ్రామీణ స్థాయిలో క్రీడా రంగానికి సంపూర్ణ సహకారం
- గ్రామపంచాయతీలకు, డివిజన్లకు, మున్సిపాలిటీలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు: గ్రామీణ స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, ఇందుకు అనుగుణంగా క్రీడాకారుల కోసం 38వేల రూపాయలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరుగుతోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని 122 తెలంగాణ క్రీడా రంగనాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మొట్టమొదటిసారిగా ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాల ద్వారా విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాలని విజ్ఞప్తి చేశారు.

పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడానంగం అభివృద్ధి కోసం ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీవన ఉపాది కల్పనకై టిఫిన్ బండిని అందజేసిన నాయకురాలు కీర్తి రెడ్డి

జూబ్లీహిల్స్ అక్టోబర్ 5 (వాయిస్ టుడే) ఎర్రగడ్డ డివిజన్ నటరాజ్ నగర్‌లో లక్ష్మి అనే బీజేపీ సీనియర్ మహిళ కార్యకర్తకు జీవన ఉపాది కల్పనకై తన వంతు సహాయంగా వారి కోరిక మేరకు టిఫిన్ బండిని ఇవ్వడం జరిగింది, గురువారం రోజున స్థానిక నేతలతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు లంకాల దీపక్ రెడ్డి, గంగరాజు, ప్రేమ్ కుమార్, ప్రసన్న, కిలారి మనోహర్, ఇందిరా, శ్రీధర్ రెడ్డి, విజయ్ కుమార్, సంజీవ్, జ్యోతి,కల్పన సింగ్, అన్నపూర్ణ, గోపి, శ్రీనివాస్, నవీన్, తేజ తదితరులు పాల్గొనడం జరిగింది.



## మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఏక్ మినార్ వద్ద లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఉప్పల్ లోని ఏక్ మినార్ నందు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజక వర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని ఆహ్వానించి ఏక్ మినార్ కమిటీ ముస్లిం సోదరులందరూ ఘనంగా సన్మానించారు. ముస్లిం సోదరులందరికీ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు రావాలని ముందుండి పరిష్కరిస్తారని బండారి లక్ష్మా రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు కూడా అందరూ మీ గెలుపులో భాగస్వామ్యం అవుతామని మూకుమ్మడిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

## డబల్ బెడ్రూమ్స్ ఇండ్లు 50% స్థానికులకే కేటాయించాలి

మేడిపల్లి,అక్టోబర్ 05 (వాయిస్ టుడే ) : మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలను భూకబ్జాదారుల నుంచి కాపాడండి . సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతు మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్, ఆధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి వెంటనే చర్యలు తీసుకోవాలని నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మేడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ %ఒ% లక్ష్మి ఇరువురు మరియు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి అని, ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ పీర్జాదిగూడ జంట కార్పొరేషన్లలో నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. వారు ప్రభుత్వం అందించే డబల్ బెడ్రూంలో కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. కానీ అర్హులైన వారికి ఇవ్వకుండా హైదరాబాద్ పట్టణంలో నివసిస్తున్న వారికి కేటాయించారు. దీంతో స్థానిక్లకు అన్యాయం జరిగింది. కావున వెంటనే అర్హులైన వారికి స్థానికులకు కేటాయించాలి. జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని స్థలాలను పరిరక్షించాలని సిపిఐ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు కార్యదర్శి %ఒ% అధ్యక్షులు కే మహా లక్ష్మి, భూతం ఐలయ్య ,రైతు సంఘం నాయకులు ఉప్పుల కొమరయ్య, , సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, జి నాగరాజు, దండు మదర్, మాచర్ల కనకయ్య, సోమరాజు, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పిల్లర్స్ కు ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఒక న్యాయం
ఇతర పార్టీ నాయకులకు ఒక న్యాయమ..?
కమిషనర్ కు పిర్యాదు చేసిన – మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి



మేడిపల్లి, అక్టోబర్ 05 (వాయిస్ టుడే) : ఉప్పల్ నుండి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటర్ కారిడార్ పిల్లర్లకు BRS పార్టీ నాయకుల ఫ్లెక్సీలు మాత్రమే కనపడుతున్నాయి... ఇతర పార్టీ నాయకుల ఫ్లెక్సీలు వేసిన వెంటనే చించి వేయడం జరుగుతుంది. BRS పార్టీ నాయకులు కు ఒక న్యాయం ఇతర పార్టీలకు ఒక న్యాయమా..? ఈ యొక్క ఫ్లెక్సీలకు BRS పార్టీ నాయకులు అద్దె చెల్లిస్తున్నారా...? అద్దె చెల్లిస్తే ఆ యొక్క రసీదు మనకు ఇవ్వాలని కోరుతూ... పిల్లర్లకు ఉన్నటువంటి ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ... కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.

# ప్రజా సంక్షేమానికే మా ప్రథమ ప్రాధాన్యం

- మేడిపల్లిలో ఘనంగా రాచకొండ కమిషనరేట్ నూతన భవన సముదాయ నిర్మాణ శంకుస్థపన
- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసులకు అండగా ఉంటాం - హెూం మంత్రి మహముద్ అలీ




మేడిపల్లి, అక్టోబర్ 05 (వాయిస్ టుడే) : ఈరోజు మేడిపల్లిలోని రాచకొండ కమిషనర్ నూతన భవన నిర్మాణ సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెూం మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత శాంతి భద్రత విషయంలో ఎన్నో సందేహాలు ఉండేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికత వల్ల, వారు తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ దేశంలోనే విస్తీర్ణపరంగా అతిపెద్ద కమిషనరేట్ అని, నగర పరిధినే కాక ఇతర సమీప జిల్లాలను కూడా కలుపుకొని పనిచేస్తూ జంట నగరాల శాంతిభద్రతల పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసు శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అధిక బడ్జెట్ కేటాయించడం నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం వంటి చేతుల ద్వారా శాంతిభద్రతల వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. ఈరోజు సీసీటీవీలో కెమెరాల సంఖ్యలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని పోలీస్ పెట్రోలింగ్ కోసం ఇన్నోవాలను ఇచ్చిన ప్రథమ రాష్ట్రం తెలంగాణ అని హెూమ్ మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పోలీస్ శాఖకు అన్నివేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అవసరమైన అన్ని రకాల తోడ్పాటును అందిస్తామని హెూమంత్రి పేర్కొన్నారు.

కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి. మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ యొక్క నూతన భవన సముదాయ నిర్మాణాన్ని తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేడిపల్లిలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాచకొండ పరిధిలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, నగరం విస్తరిస్తోందని తద్వారా నేరాలు కూడా పెరిగే అవకాశం ఉందని కానీ రాచకొండ పోలీసుల సమర్థవంతమైన పనితీరు, కృషి వల్ల నేరాలు జరగకుండా ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు.

రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహన్ ఐపీఎస్ మాట్లాడుతూ. విస్తీర్ణపరంగా రాచకొండ కమిషనరేట్ దేశంలోనే అతి పెద్దదని, నగరంలోని కొన్ని ప్రాంతాలతో పాటు పక్కనే ఉన్న జిల్లాలోని ప్రాంతాలను కూడా కలుపుకొని రాచకొండ కమిషనరేట్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడానికి తోడ్పడేలా కేటాయించిన స్థలంలో సువిశాల ప్రాంగణంలో నూతన కమిషనరేట్ భవన సముదాయ నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న వివిధ రకాల పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బందికి సంబంధించిన భవనాలు అన్ని ఈ ప్రాంగణంలో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి నేరశాతం తగ్గించడానికి మహిళల పట్ల నేరాలను హింసను తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నగరంలోకి వస్తున్న అక్రమ మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకొని ఎన్నో కేసులు నమోదు చేశామని తెలిపారు. మానవ అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి అటువంటి ముఠాల మీద ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం శాంతి భద్రత పరిరక్షణ కోసం రాచకొండ కమిషనర్ ఎల్లవేళలా పాటుపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్ అభిషేక్ మహంతి ఐపిఎస్, డీసీపీ మల్కాజ్గిరి జానకి ఐపిఎస్, ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, డీసీపీ సైబర్ క్రైం అనురాధ, ఐపీఎం 1 డిసిపి గిరిధర్ ఐపీఎస్, డీసీపీ మురళీధర్, రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీబాలా, అడిషనల్ డీసీపీలూ, జవహర్ నగర్ మేయర్ కావ్య , పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి, పిర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కమీషనరేట్ నూతన కార్యాలయం భూమి పూజ, శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులు

మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి):- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ నూతన కార్యాలయం భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనుటకు ముఖ్య అతిధిగా రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ”, కార్మిక%డ%ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి తదితరులతోపాటు, కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లు,వివిధ మేయర్లు. కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్లు. చైర్మన్లు,కార్యకర్తలు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## బైటింటి ఈశ్వర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

పిర్జాదిగూడ, అక్టోబర్ 05(వాయిస్ టుడే) : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మరియు పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 123వ రోజు కె పి వివేకానంద్ ప్రగతి యాత్ర

- 4కోట్ల 75లక్షల వ్యయంతో కుత్బుల్లాపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్....
- కె పి వివేకానంద్ ని ముచ్చటగా మూడవసారి బారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెల్పించుకుంటాం అని అందరు ఏకగ్రీవ తీర్మానంచేసిన - బాపు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : 123వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా ఈ రోజు ఎమ్మెల్యే కే పి వివేకానంద్ ముఖ్య అతిధిగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో వెంకటేశ్వరా నగర్ లో రూ. 16.6 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ద్వారకాపురి నగర్ లో రూ. 22.08 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, అంబేద్కర్ నగర్ లో రూ. 26.06 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, వాజ్పాయ్ నగర్ లో రూ.75.00 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బాపు నగర్ - 2 లో రూ. 20.00 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బాల్ రెడ్డి నగర్ లో రూ. 33.06 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, ఎన్.టి.ఆర్ నగర్ లో రూ. 50.07 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, గణేష్ నగర్ లో రూ. 180.00 లక్షలతో చేపట్టనున్న ట్విన్ సెల్ కల్వర్టు నిర్మాణ పనులకు, సూర్య నగర్ లో రూ. 50.00 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. కాగా గడిచిన ఏళ్లలో కాలనీల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేసినందుకు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వారి మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలియజేస్తూ కె పి వివేకానంద్ని ముచ్చటగా మూడవసారి బారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెల్పించుకుంటాం అని అందరు ఏకగ్రీవ తీర్మానం చేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనలు చేసుకోవడం సంతోషంగా ఉందని. అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, మహిళా నాయకురాలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్లలో బతుకమ్మ చీరల పంపిణీ

బోడుప్పల్,చెంగిచెర్ల,05( వాయిస్ టుడే) : తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అందిస్తున్న బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల జలమండలి ఆఫీసు నందు ఒకటవ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, మూడో డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం అలాగే యువతకు స్పోర్ట్స్ కిట్స్ సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న, జలమండలి సిబ్బంది మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ 23న కేంద్రప్రభుత్వంపై మాదిగల యుద్ధభేరి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

సికింద్రాబాద్, అక్టోబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వచ్చే నెల 23న కేంద్రప్రభుత్వంపై మాదిగల యుద్ధభేరి సభను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ఈ సభకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీలోని పీజీఆర్ఆర్డీసీఈ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంగపల్లి శ్రీనివాస్, ప్రొఫెసర్ కాశిం హాజరయ్యారు. సమావేశంలో యుద్ధభేరి సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం వివిధ విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని గుర్తు చేశారు. న్యాయమైన వర్గీకరణ డిమాండ్ను మాత్రం పరిష్కరించడం లేదని మండిపడ్డారు.






## మాదిగల విశ్వరూప పాదయాత్ర విజయవంతం చెయ్యండి

### జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు బండారి సాయి మాదిగ

మేడిపల్లి, అక్టోబర్ 05 (వాయిస్ టుడే) : అలంపూర్ నుండి ఈ నెల 7 న మాదిగ జాతి భవిష్యత్తు కోసం మంద కృష్ణ మాదిగ చేపట్టబోయే మాదిగల విశ్వ రూపం మహా పాద యాత్ర విజయవంతం చెయ్యటం కోసం ఈ రోజు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఉపాధ్యక్షులు బండారి సాయి మాదిగ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. అనంతరం పంగ ప్రణయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ. ఎస్సీల వర్గీకరణ బిల్లును వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలనే డిమాండ్ తో మంద కృష్ణ మాదిగ చేస్తున్న మాదిగల విశ్వ రూపం మహా పాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీల వర్గీకరణ కోసం తాడో పేడో తేల్చుకోవటం కోసం మంద కృష్ణ మాదిగ పాద యాత్ర మొదలు పెట్టబోతున్నరని ఆయన అన్నారు. ఈ పాద యాత్ర అలంపూర్లో 7 న ప్రారంభమై నవంబర్ లో హైదరాబాద్ కు చేరుకుని నవంబర్ మొదటి వారంలో లక్షలాది మంది మాదిగలతో మాదిగల విశ్వరూపం మహా సభ ఉంటుందని ఆ రోజు ఎస్సీల వర్గీకరణ చెయ్యకుండా జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మాదిగల ఆగ్రహం తెలిసేలా మాదిగల విశ్వరూపం మహా సభ ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటను నిల పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరియు ప్రతి మాదిగ బిడ్డ మంద కృష్ణ మాదిగ చేస్తున్న పాద యాత్రకు సంఘీభావంగా ప్రతి మండలం నుండి అలంపూర్కి తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరపాక సిద్దులు, రమేష్ ,జిల్లా కార్యదర్శి గద్దల రవి, రోహిత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను సహకారం చేస్తున్న కేసీఆర్

- బిఆర్ఎస్ ప్రభుత్వం మరల అధికారంలోకి తీసుకురాకుంటే సంక్షేమ పథకాలు అన్ని బంద్ కావడం తథ్యం
- ప్రతి పేదవానికి లబ్ధి చేకూరడమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం
- రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి
- అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం, గతంలో కొత్తగూడెం నియోజకవర్గంలో ఒక లక్ష ఇల్లు కట్టించాను బిఆర్ఎస్ పార్టీని నమ్మండి మీకోసం రాత్రింబవళ్లు పనిచేస్తా
- మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపెడుతున్నాం
- కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మితే అంధకారమే
- కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలాల్లోని సుమారు 1100 మంది గృహ లక్ష్మీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన
- కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని లబ్ధిదారులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన : ఎమ్మెల్యే వనమా





భద్రాద్రి, కొత్తగూడెం 5 వాయిస్ టుడే: సుజాతనగర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే వనమాకు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికి, జై కెసిఆర్ జై వనమా అంటూ దిక్కులు పిక్కటిల్లెల నినాదాలు చేసిన గృహలక్ష్మి లబ్ధిదారులు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ వనమా రాఘవేందర్ గారు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, ఎంపీపీ ముఖ్య విజయలక్ష్మి,%=ఞా% శిరీష,%ఞూ% అబ్దుల్ రెహమాన్,%వీ=ా% పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్దమల్ల నరేందర్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, %ఎ%సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు నెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బడేటి సాయిలు గౌడ్ కు నివాళులు అర్పించిన పల్లె రవికుమార్ గౌడ్

చౌటుప్పల్, వాయిస్ టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ తంగడపల్లి గ్రామ నివాసి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి బడేటి సాయిలు గౌడ్ గురువారం మరణించారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ సాయిలు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## 7న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి మంత్రి హరీష్ రావు రాక..

పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): ట్యాంక్ బండ్ ప్రారంభోత్సవం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఈనెల 7న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారు. అత్యంత సుందరంగా నిర్మించిన మినీ ట్యాంక్ బండ్ తో పాటు నూతన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం సుల్తానాబాద్ లో నిర్వహించే సభలో ప్రజలనుదేశించి మాట్లాడనున్నారు.

హరీష్ రావు పర్యటన ఖరారు కావడంతో ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కేటీఆర్ బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో జోష్ లో ఉన్న గులాబీ కేడర్ కు మంత్రి హరీష్ రావు పర్యటన మరింత ఉత్సాహం నింపనుంది.



## 50వేలతో మెజారిటీతో గెలుస్తా : ఉత్తం పద్మావతి

కోదాడ /చిలుకూరు: అక్టోబర్ 5(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా,చిలుకూరు మండలం, బేతవోలులో కాంగ్రెస్ 6 గ్యారంటీల ప్రచార యాత్రలో భాగంగా గురువారం రాత్రి రోడ్ షో లో పాల్గొని ప్రసంగించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పూసాలలో బతుకమ్మ చీరల పంపిణీ

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్5 (వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పూసాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు చేతులు మీదుగా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది, అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకునేందుకు సీఎం కేసీఆర్ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు, ప్రపంచంలోనే అంత పెద్ద గొప్ప పండుగ ఎక్కడ లేదని పండుగలకు ఆడబిడ్డలను పిలిచి ఉన్నంతలో సారె పెట్టి సాగనంపే సాంప్రదాయం తెలంగాణలో తప్పితే ప్రపంచంలో ఎక్కడా చూడబోమన్నారు, సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతట మొదలుపెట్టి అన్నయ్యడని తెలిపారు.

మహిళలు ఆనంద ఉత్సవాల నడుమ జరుపుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్



ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సిద్ద తిరుపతి, గడ్డం ఆంజనేయులు గౌడ్, బి ఎల్ వో లు అంగన్వాడి ఆశ వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని
# ప్రారంభించిన సర్పంచ్ రమేష్

ముస్తాబాద్, అక్టోబర్ 05, వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సీఎం అస్యూరెన్స్ 50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెస్ చైర్మన్ చిక్కల రామారావు హాజరై గ్రామ సర్పంచి సాకలి రమేష్ మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోటి రూపాయల నిధులను మంజూరు చేయగా గ్రామంలో 50 లక్షల వ్యయంతో 15 రకాల అభివృద్ధి పనులను చేపట్టామని 50 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించామని గ్రామ అభివృద్ధికి సహకరించిన ఐటీ పురపాలక శాఖ మంత్రి తారక రామారావు మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ జనగామ శరత్ రావు జడ్పిటిసి గుండం నరసయ్య మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు పలువురు గ్రామ ప్రజా ప్రతినిధుల ప్రజల సహకారంతో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అభివృద్ధికి సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల



అంజిరెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు ఎంపీటీసీ కొండని బాలకిషన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి సురేందర్ కొమ్ము బాలయ్య సర్వర్ షాదుల్ పలు హోదా లో ఉన్న ప్రజా ప్రతినిధులు పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొక్కిరేణ నుండి మొదటి సివిల్ కానిస్టేబుల్

ఓపెన్ కేటగిరిలో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన సుధీర్
పేద కుటుంబంలో పుట్టి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు..
సుధీర్ అభినందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు



మునగాల అక్టోబర్ 5(వాయిస్ టుడే ): సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేని గ్రామం నుండి మొదటి సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు సుధీర్ ఎంపిక కావడం జరిగింది. ఓపెన్ క్యాటగిరిలో 128 మెయిన్ మార్క్స్ 75 ఈవెంట్స్ మార్క్స్ రావడం జరిగింది. పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి నేడు ఓపెన్ క్యాటగిరి లో సివిల్ కానిస్టేబుల్గా ఎంపికైనందుకు సుధీర్కు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలుపు తున్నారు.

### పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు



బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు ఉద్యోగాల ఫలితాలలో మండల వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన మునగాల మండల బీసీ సంఘం అధ్యక్షులు చింతకాయల నాగరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇలాగే అనేక రకాల ఉద్యోగాలు సాధించి మునగాల మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలంగాణలోనే మునగాలకు చెందిన యువత ఎక్కువ ఉద్యోగాలు కలిగి ఉండేలా అందరూ ప్రయత్నించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఉద్యోగ క్యాలెండర్ ఏర్పాటు చేసి వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభ అవార్డు అందించారు

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 5, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా స్కూల్ గేమ్స్ ఫౌండేషన్ వాలీబాల్ ఆడారు 17 మంది బాలికల విభాగంలో పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి, శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి నరేష్ మాట్లాడుతూ శనివారం సిద్ధిపేట మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ టోర్నమెంట్లో దుబ్బాక మండలం తరపున పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేట విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం జరిగింది అని తెలిపారు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అక్షయ నందిని హర్షిని స్పందన అంజలి ఐశ్వర్య నందిని శ్రీజ విశాలి మండల విద్యాధికారి జె , ప్రభుదాస్ మరియు కౌన్సిలర్లు బత్తుల స్వామి దుబ్బాక బాలకృష్ణ దివిటి కనకయ్య కో ఆప్షన్ నెంబర్ పెంటమ్మ హాజరయ్యారు అదే విధంగా విజేతలకు స్థానిక కౌన్సిలర్ కనకయ్య 5000 మరియు కో ఆప్షన్ నెంబర్ పెంటమ్మ 2000 చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎండి సదాత్ ఆలీ శ్రీనివాస్ గౌడ్ కె వెంకట కృష్ణమాచారి కృష్ణమూర్తి శ్రీనివాస్ రెడ్డి పి టి ఐ రేణుక పాల్గొన్నారు.

## ఓటు హక్కు కు దరఖాస్తు చేసుకోండి :తాసిల్దార్




కోదాడ/నడిగూడెం, అక్టోబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి.) ఓటు హక్కు కు దరకాస్తు చేసుకోవాలని నడిగూడెం. తాసిల్దార్ నాగేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ అక్టోబరు 1 ,2023 వరకు 18 సంవత్సరాలు, నిండిన యువతీ యువకులు దర్కాస్తు చేసుకోవాలని తెలిపారు . నామినేషన్ లు ,10 రోజుల ముందు వరకు గడువు ఉన్నదని తెలిపారు. ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధి చూసి విపక్షాలకు వణుకు మొదలైంది : మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట ,అక్టోబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం అని విధాలా అభివృద్ధి చూసి విపక్ష నాయకులకు వణుకు మొదలైంది అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం పరిధిలోని చిదేళ్ళ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వారు ఏర్పాటు చేసిన 9 కోట్ల 70 లక్షల అంచనా విలువ గల 10 వేల మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణముకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయలతో రాష్ట్రంలో వ్యవసాయ సుభిక్షం గా మారింద దేశంలో అని రాష్ట్రల కంటే పంట ఉత్పత్తి సామర్ధ్యం రాష్ట్రంలో భారీగా పెరిగిందని ,అందుకు అనుగుణంగా గోదాముల సామర్ధ్యం పెంపు పై రాష్ట్ర ప్రభుత్వం దృష్ఠి పెట్టింది కొత్తగా గోదాముల నిర్మాణం చేపట్టింది అని అన్నారు . అనంతరం గ్రామంలో సి.డి పి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణం ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం సింగిల్ విండో చెర్మన్లు వెన్న సీతారాం రెడ్డి.నాతల జనకిరాంరెడ్డి. సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి. ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి.వెన్న గోపిరెడ్డి.అమృత రెడ్డి.చెన్ను శ్రీనివాస్ రెడ్డి. సూదిరెడ్డి సత్యనారాయణ. కీర్తి వెంకట్రావు. చింత రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో యువకులకు క్రీడా సామాగ్రి



నిజాంబాద్ జిల్లా (వాయిస్ టుడే అక్టోబర్ 5): సిరికొండ మండల కేంద్రంలో ఈరోజు ధర్పల్లి జెడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సభ్యులు బాజిరెడ్డి జగన్ ముఖ్యఅతిథిగా పాల్గొని సిరికొండ ఎంపీపీ కార్యాలయంలో యువకులకు క్రీడా సామాగ్రి అందించారు .ఈ కార్యక్రమానికి ఎం.పీ.పీ సంగీత రాజేందర్, వైస్. ఎం.పీ.పీ తోట రాజన్న, సిరికొండ పిఎసిఎస్ చైర్మన్ మైలారం గంగారెడ్డి ,సర్పంచ్ ఎన్ని రాజిరెడ్డి, బి. రామకృష్ణ, వి .డి .సి సంతోష్ ,హుస్సేన్ నగర్ గ్రామ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తేనేటి నర్సిరెడ్డి, ఎంపీడీవో ఎస్ లక్ష్మీప్రసాద్ సూపర్డెంట్ అమర్వాజీ లక్ష్మీపతి మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు యొక్క పర్యటన విజయవంతం చేయాలని వారికి ఘనంగా స్వాగతం పలకాలని ధర్పల్లి ఇందల్వాయిస్ సిరికొండ డిచ్పల్లి జగ్గంపల్లి చుట్టుపక్కల గ్రామాల రూరల్ ప్రజలందరూ కూడా పాల్గొనాలని ప్రత్యేకంగా చేతులు జోడించి వినతి చేశారు.




## పోడురైతులను విస్మరిస్తే

# కెసిఆర్ కు పుట్టగతులు ఉండవు

### – కె.రమ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే) పోడురైతులను విస్మరిస్తే కే.సి.ఆర్ కు పుట్టగతులు ఉండవని, పోడురైతులే ఆయన్ని బొందపెట్టడం ఖాయం అని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు కే.రమ అన్నారు. సిపిఐ (ఎంఎల్ ) ప్రజాపంథా కామారెడ్డి జిల్లా కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి పట్టణంలో జరిగిన ర్యాలీ, కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు గిరిపుత్రులు ఎన్నో ఏళ్ళుగా పోడుభూములు సాగుచేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం వీళ్ళను భూములనుండి దూరం చేసే కుట్రకు తెరలేపింది అన్నారు. అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ పోడురైతులందరికి పట్టాలు ఇస్తాం అని కాలయాపన చేసి, చివరికి తుతుమంత్రంగా పంపనీ చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తను చెప్పిన మాటలు తానే విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో అటవీఅధికారులు పోడురైతులను నిత్యం వేదిస్తూ, అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడ్తున్నారన్నారు. ఇప్పటికైనా పోడురైతులందరికి పట్టాలు ఇవ్వాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఆయనకు కామారెడ్డి ప్రజల్లో తగిన బుద్ది చెప్తారు అన్నారు.

**అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతు:**

పోడుభూములకు పట్టాలకోసం పోరాడుదాం అని, పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా పోడు భూముల సమస్యను పరిష్కరించకుండా పోడురైతులను జైల్లో పెట్టిన నియంత కెసిఆర్ కి ఇక్కడి ప్రజలు గుణపాఠం నేర్పడం ఖాయం అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం మీనా వేశాలు లెక్కిస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా 13 లక్షల 18 వేల మంది పోడుభూములకోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం కేవలం నామమాత్రముగా ఇచ్చి చేతులు దూలపుకున్నారు అన్నారు. 11 లక్షల 50 వేలమందికి పట్టాలు ఇస్తాం అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి మొండి చెయి చూపారు అన్నారు.ఇప్పటికైనా అందరికి పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి అని అయన డిమాండ్ చేశారు.

అనంతరం సిపిఐ (ఎంఎల్ ) ప్రజాపంథా కామారెడ్డి జిల్లా కార్యదర్శి పీ. రామకృష్ణ మాట్లాడుతూ ఏండ్లకేండ్లుగా కబ్జాలో ఉండి పోడు కొట్టి, ఎన్నో కష్టాలతో పోడుభూములను సాగుచేస్తున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, అసెంబ్లీ సాక్షిగా ప్రతిఒక్కరికి పట్టాలు ఇస్తాం అన్న కేసీఆర్ మాట నిలబెట్టుకొని పట్టాలు ఇవ్వాలి అన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఇక్కడి ప్రజలే బొందపెట్టడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా నిజామాబాద్ జిల్లా నాయకులు కే. గంగాధర్, కామారెడ్డి డివిజన్ కార్యదర్శి బాల్ రాజ్,ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, పి ఓ డబ్ల్యు, రాష్ట్ర కార్యదర్శి వి. గోదావరి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రమేష్, జిల్లా నాయకులు కే. రాజేశ్వర్,సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా డివిజన్ నాయకులు ప్రకాష్, పరమేష్, అంబన్న, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సురేష్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక పట్టణంలో ఆశ వర్కర్లు అరెస్ట్

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 5, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు ఆశ వర్కర్ల సమ్మె 11వ రోజులో భాగంగా చలో కలెక్టరేట్ ముట్టడికి వెళుతున్న ఆశ వర్కర్లను దుబ్బాక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను సాధన కోసం వారు చేస్తున్న చలో కలెక్టరేట్ మొట్టరీకి వెళుతున్న క్రమంలో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం బాధాకరమన్నారు గత 11వ రోజులుగా ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనదని కాదన్నారు ఆశా వర్కర్లు ప్రభుత్వానికి ఏం గొంతెమ్మ కోరికలు కోరడం లేదని పనికి తగ్గ 18 వేల ఫిక్స్ వేతనం రిటర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరారు.



## గూడూరులో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంను ప్రారంభించిన ప్రతినిధులు

ముస్తాబాద్ అక్టోబర్ 05 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గూడూరు గ్రామం లో బిఆర్ఎస్. పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు మాజి సర్పంచ్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారులిఅనంతరం గృహలక్ష్మీ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను అందించడం జరిగింది మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్, అధికారులు. నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్తులు.తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల- సిఎం నిర్ణయం.

సూర్యాపేట, అక్టోబర్. 5 (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి).

నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు కురవకపోవడం వల్ల, వేసిన వరిచేను దెబ్బతినే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతాల రైతాంగం, శాసనసభ్యులు, మంత్రులు గత నాలుగైదు రోజుల నుంచి ముఖ్యమంత్రి గారికి పలు విజ్ఞప్తులు చేస్తున్న నేపథ్యంలో... ఈరోజు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సాగర్ ఎడమ కాలువ కింద వరి పంటలకు సాగునీరు అందించే విషయంపై చర్చించారు. తెలంగాణ వాటా కింద కృష్ణా జలాలలో మన నీరు ఉన్న నేపథ్యంలో, రేపటి నుండి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు గారు నిర్ణయించారు. మరో 20 రోజుల తర్వాత మరో తడి కోసం నీటిని విడుదల చేయనున్నట్లు సిఎం తెలిపారు. వానలు లేక, సాగర్ రిజర్వాయర్ లో ఆశించిన మేరకు నీటి నిల్వలు లేని కారణంగా, సాగునీటిని ఒడుపుగా పొదుపుగా వాడుకొని వరి పంటను కాపాడుకోవాలని సీఎం కేసీఆర్ రైతాంగానికి పిలుపునిచ్చారు. సాగర్ ఎడమ కాలువ నీళ్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో.. ఆయా జిల్లాల మంత్రులు, శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో పర్యవేక్షిస్తూ, రైతుల చివరి పొలాలకు, చివరి ఆయకట్టు దాకా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు.

## మిరుదొడ్డి మండల కేంద్రంలో లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు అక్కడికక్కడే మృతి

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 5, సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది చెరువుకట్ట సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న గ్రామస్తుడు శ్రీనివాస్ లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు %ూ×% నరేష్ తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రామేశ్వరం పల్లి సర్పంచ్ సుగుణ బిజెపి నుండి బి ఆర్ ఎస్ లో చేరిక



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 5, సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లి సుగుణ సుదర్శనం బిజెపికి రాజీనామా చేసి బీఆర్ఎస్లో చేరారు. 15 మంది కార్యకర్తలతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు మాటలు నమ్మి మోసపోయామని దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమన్నారు అనంతరం గ్రామంలో పలు కుల సంఘాల లవణం నిర్మాణాలకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.



## కానిస్టేబుల్స్ గా పలువురు ఎంపిక

### సన్మానించి, అభినందించిన జిల్లాస్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి

ముస్తాబాద్ అక్టోబర్ 05 వాయిస్ టుడే ప్రతినిధి తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు, చింతల దేవరాజు సివిల్ కానిస్టేబుల్ , దుబ్బాక శివాజీ ఫైర్ కానిస్టేబుల్, మొర్రాపూర్ గ్రామానికి చెందిన బట్టు రజిత సివిల్ కానిస్టేబుల్, రామావత్ ప్రణీత్ నాయక్ ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి విజేతలను సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులతోపాటు , గ్రామానికి కూడా మంచి పేరు సంపాదించారని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టంపై

## విద్యార్థులకు అవగాహన

### సమాచార హక్కు చట్టం 2005, 18వ వార్షిక వారోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ లో సమాచార హక్కు చట్టం 2005, 18వ వార్షిక వారోత్సవాలను ఘనంగా నిర్వహించరు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరహరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా సహా చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏం, ఏ.సలీం పాల్గొని సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగిస్తూ 12 అక్టోబర్ 2005న భారత పార్లమెంట్లో ఈ చట్టాన్ని అమలు చేయడం జరిగింది ,18 సంవత్సరాలు గడిచినా కూడా ప్రజలలో ముఖ్యముగా చాలామంది అదికారులకు పూర్తి అవగాహన లేకపోవడం సిగ్గుచేటుగా భావించాలని, అలాగే అవినీతికి బాటలు వేస్తున్న సేవకుల ఆటలు కట్టించాలని ఉందా, వెంటనే సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి అవినీతికి కళ్లెం వేయలన్నారు. ఈ చట్టం ద్వారా చాలామంది ప్రజలకు మేలు జరిగినదన్నారు. పేద ప్రజలకు ఇదొక వజ్రాయుధం లాంటిదన్నారు. ఈ




కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి , పీ టీ సయ్యద్, స్మైల్, అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు , సహ చట్టము జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా ప్రతినిధులు గట్టు శ్రీనివాస్, అన్వర్ గౌరీ ,ఎస్ కే అలీముద్దీన్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం నాడు ఆయన వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, రేపటి నుండి ప్రారంభించే "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" ఏర్పాట్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం పరిశుభ్రంగా, వేడిగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మండల విద్యాశాఖ అధికారులు నాగవర్ధనరెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.







## భువనగిరి మండలంలో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి మండలంలో ఆనంతారాం,తాజ్ పూర్, హన్మాపురం, మన్నేవారి పంప్,వడపర్తి,బస్వాపూర్, ముత్తిరెడ్డి గూడెం,వడాయ్ గూడెం, కునూర్, చీమల కొండూరు, ముస్తాల్ పల్లి,వీర వెల్లి, బండ సోమారం, చందుపట్ల, తుక్కాపురం, గౌస్ నగర్,నమాత్ పల్లి, నందనం, అనాజిపూర్ గ్రామాలలో పర్యటించి గ్రామాల్లోని సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజి పనులకు, భవనాలకు, ఓపెన్ జిమ్ ల, కుల సంఘాల కమ్యూనిటీ భవనాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి మహిళలకు బతుకమ్మ చీరలు, గ్రామాల్లోని యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో చేరిన నాయకులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చి,భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,సీఎం కేసీఆర్ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భువనగిరి మండలం చందుపట్ల గ్రామం నుండి 150 మంది బీజేపీ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.



# ప్రతి కార్మికునికి 6.50 లక్షల లాభాల బోనస్!

**సింగరేణి కార్మికులకు దసరా కానుకగా రూ.711.18 కోట్ల లాభాల బోనస్**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం తో నిధుల విడుదల**

**ఈ నెల 16 న ఉద్యోగుల బాంక్ ఖాతాల్లో జమ**

**ప్రకటించిన సంస్థ సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్**

**సగటున ఒక్కో కార్మికునికి 1.53 లక్షల బోనస్**

**సింగరేణి చరిత్రలో అత్యధికంగా 32 శాతం లాభాల వాటా.. అత్యధిక చెల్లింపులు**



సింగరేణి భవన్, అక్టోబరు 05, 2023 అక్టోబర్, 5 (వాయిస్ టుడే): సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16 వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన విదంగా గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయల లో 32 శాతం లాభాల బోనసు ను దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ. ఒక లక్ష 53 వేల రూపాయల వరకు లాభాల బోనస్ అందనుందని ఆయన తెలిపారు .

సింగరేణి సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న కార్మికులకు గతం లో కన్న ఎక్కువ శాతాన్ని లాభాల వాటా ప్రకటించిన రాష్ట్ర ముఖ్య మంత్రి కె.చంద్ర శేఖరరావు కు సింగరేణి ఉద్యోగుల తరఫున ఛైర్మన్ తన కృతజ్ఞతలు తెలిపారు. బోనస్ చెల్లింపుపై డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్. బలరామ్ గురువారం సర్క్యులర్ ను జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి...

దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీ లో లేని విధంగా సింగరేణి సంస్థ ప్రతి ఏడాది తనకు వచ్చిన నికర లాభాల్లో కొంత శాతం వాటాను లాభాల బోనస్ గా కార్మికులకు పంచడం జరుగుతుంది. కాగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు గతంలో కన్నా ఎక్కువ శాతం లాభాల వాటా బోనస్ ను ప్రకటిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాకపూర్వం 2013 - 14లో ఇది 20 శాతం ఉండగా, తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని పెంచుతూ 2014-15 లో 21 శాతం, 2015-16లో 23 శాతం (245.21 కోట్లు) 2016-17లో 25 శాతం (98.85 కోట్లు), 2017-18 లో27 శాతం (327.44 కోట్లు), 2018 19 లో 28 శాతం (493.82 కోట్లు), 2020-21 లో29 శాతం (79.07 కోట్లు), 2021-22లో 30 శాతం (368.11 కోట్లు) ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం అనగా 2022-23 సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు 2222 కోట్ల రూపాయల లో 32 శాతం అనగా రూ.711.18 కోట్ల ను లాభాల బోనస్ గా కార్మికులకు చెల్లించాలని ఇటీవలే ఆదేశించారు. అలాగే దసరా పండుగకు ముందే ఇది కార్మికుల చేతికి అందేలా చూడాలని ఇటీవల యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం పూర్తి ఏర్పాట్లను చేసింది.

ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ లాభం

గత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వహించిన 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు 32 శాతం వాటాగా కేటాయించిన రూ.711.18 కోట్ల రూపాయలను వారు పనిచేస్తున్న గని మరియు శాఖ ఆధారంగా లాభాల బోనస్ ను లెక్కించి చెల్లించనున్నారు. ప్రధానంగా ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ మొత్తంలో లాభాల బోనస్ దక్కనుంది.

భూగర్భ గని ఉద్యోగులకు రోజుకు 749.58 రూపాయల చొప్పున వారు పని చేసిన మొత్తం దినాలకు లెక్కగట్టి లాభాల బోనస్ చెల్లిస్తారు.

ఓపెన్ కాస్ట్ గనులు , ఇతర సర్ఫేస్ శాఖల్లో పనిచేసే వారికి రూ.627.41 చొప్పున చెల్లిస్తారు. వీరు కాక మిగిలిన విభాగాలు, శాఖల్లో పనిచేసే వారికి రోజుకు రూ.578.69 ల చొప్పున వారు పనిచేసిన దినాలకు లెక్క కట్టి బోనస్ చెల్లిస్తారు. మొత్తం మీద చూస్తే సగటున ఒక్కో కార్మికునికి రూ 1,53,516 వరకు లాభాల బోనస్ పొందే అవకాశం ఉంది.

**తెలంగాణ వచ్చాకనే అత్యధిక టర్నోవర్ మరియు లాభాలు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు అందిస్తున్న సహకారం, రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ గత తొమ్మిదేళ్ల కాలంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. సంస్థ ఛైర్మెన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ సమర్థ సారథ్యం, ఉద్యోగుల సమష్టి కృషి ఫలితంగా తెలంగాణ రాకపూర్వంతో పోలిస్తే లాభాల్లో 421 శాతం వృద్ధినీ, అమ్మ కాలలో 176 శాతం వృద్ధిని సాధించింది. తెలంగాణ రాకపూర్వం 2013-14 లో రూ.11,928 కోట్ల టర్నోవర్ సాధించిన సింగరేణి, గత తొమ్మిదేళ్లలో ప్రతి ఏటా వృద్ధి చెందుతూ 2022-23లో రూ.33,065 కోట్ల రూపాయల టర్నోవర్ కు ఎదిగింది. అలాగే నాడు రూ.419 కోట్ల లాభాలను సాధించిన సంస్థ నేడు రూ.2222 కోట్ల రూపాయల లాభాల ను ఆర్జించగలిగింది.

**త్వరలో దీపావళి బోనస్ కూడా..**

ఇదిలా ఉంటే దీపావళి బోనస్ గా పేర్కొనే (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ బోనస్ ను) కూడా ఆ పండుగకు ముందే చెల్లించనున్నట్లు ఛైర్మన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ ప్రకటించారు. ఇది కూడా సుమారు 300 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. సగటున ఒక్కో కార్మికుడికి గత ఏడాది చెల్లించిన 76,500 కన్నా ఇంకా ఎక్కువ పొందే అవకాశాలు ఉన్నాయి. ఇటీవలనే చెల్లించిన 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ 1450 కోట్ల రూపాయలలో సగటున ఒక్కో కార్మికునికి 3.65 లక్ష రూపాయల వరకు అందాయి.

ఈ విధంగా వేజ్ బోర్డు ఎరియర్స్, లాభాల బోనస్ , దీపావళి బోనస్ లు కలిపితే సగటున ప్రతి కార్మికుడి ఖాతాలో దాదాపు 6 లక్షల రూపాయల వరకు జమ అయ్యే అవకాశం ఉంది. ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో తమ కష్టార్జితం చేతికందడం ఇదే ప్రథమం కనుక దీనిని వృథా చేసుకోకుండా భవిష్యత్తు అవసరాలకు దాచుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

**ఈ ఏడాది లక్ష్యాలు సాధిస్తే రూ3500 కోట్ల లాభాలు**

- సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్

బాగా పనిచేసిన కారణం గానే అద్భుతమైన వృద్ధి సాధ్యమైందని, కనుకనే సింగరేణి చరిత్రలో అత్యధిక శాతం లాభాల వాటాను కార్మికులు అందుకోగలిగారని సంస్థ ఛైర్మెన్ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణాను సాధించగలిగితే సింగరేణి సంస్థ గత ఏడాది కన్నా మిన్నగా 3500 కోట్ల లాభాలను సాధించే అవకాశం ఉందని, ఫలితంగా మరింత సంక్షేమం తో పాటు. ఇప్పటికన్నా ఎక్కువ లాభాల వాటా బోనస్ ను పోందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కనుక ప్రతి కార్మికుడు తన పనిగంటలను, యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పాదకత, ఉత్పత్తి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు జైలు శిక్ష...

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్, 5 (వాయిస్ టుడే) గోదావరిఖని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్.. డ్రైవ్ లో దొరికిన నంది వెంకటేష్ తండ్రి పేరు రాజయ్య మరియు చలిమదుగు నాగిరెడ్డి తండ్రి పేరు భూపతి రెడ్డి లను ఈ రోజు సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, దుర్వ వెంకటేష్ ముందు హాజరుపరుచగా 2వ సారి మరియు అధికంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినందున నంది వెంకటేష్ కు 5 రోజుల జైలు శిక్ష విధించారు చలిమదుగు నాగిరెడ్డి కి 03 రోజుల జైలు శిక్ష విధించారు.



## సురేష్ కుటుంబానికి లక్ష రూ.. ఆర్థిక సహాయం

పెద్దపెల్లి జిల్లా: అక్టోబర్.5 (వాయిస్ టుడే): అంగన్వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ TENGO అనుబంధం వారి ఆధ్వర్యంలో సురేష్ కుటుంబానికి లక్ష రూపాయల బాండ్ అందజేయుత అంగన్వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ TENGOs అనుబంధం వారి ఆధ్వర్యంలో రామగుండం ప్రాజెక్ట్ న్యూ ఆఫీస్‌లో యూ డి సి గా విధులు నిర్వహిస్తున్న తాళ్ల సురేష్, ఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మరణం పొందాడు వారి కుటుంబ సభ్యులకి వాళ్ల భార్య తాళ్ల దివ్య, పాప షార్వాణి, బాబు శివానంద్ రాం, వీరికి లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు ఎన్ స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి ఆర్ శారద, ఉపాధ్యక్షులు విశ్రాజ్ నౌషిన్, వకుల, ఎం తిరుమల, సబిత, రాజేశ్వరి, జయసుధ, కే భాగ్యలక్ష్మి, కే సుజాత, పుష్పలత, వహీం సాహిం, రాజేశ్వరి, రజిత, కే రమణ, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు!

పెద్దపల్లి జిల్లాబీ అక్టోబర్, 5 (వాయిస్ టుడే) గోదావరిఖని జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ .. గోదావరిఖని ప్రెస్ క్లబ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించామని, రామగుండం నియోజకవర్గం జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు మాంజూరు అయ్యేలా కృషి చెస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమ కారులకు ఉద్యమానికి తమకు అండగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ నిలిచిందన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ భవనం మా హాయంలో జరిగిందటే అదోక చరిత్ర అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయులు రేపటి కాలంలో పాత్రికేయ మిత్రులకు ప్రభుత్వం ద్వారా మా ద్వారా పథకాల్లో తగిన ప్రాధాన్యత అందిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా పాత్రికేయులు పథకాలు అందేలా కృషి చెస్తామన్నారు. ప్రెస్ క్లబ్ మరో 30 లక్షల రూపాయలు నిధులను అందిస్తామని చెప్పారు. రామగుండం నియోజకవర్గం పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు అతి త్వరలో అందేలా కృషి చెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు వంశీ ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్ కోశాధికారి దయానంద్ గాంధీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు జడ్పీటీసి ఆముల నారాయణ నాయకులు కౌశిక హరి ఇంజపురి పులిందర్ తో పాటు సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## డి.హెచ్.కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో మహాధర్నా

**సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేయాలి**

**డి.హెచ్.కార్యాలయం ముందు అక్టోబర్ 9న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా.**



వరంగల్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఫోర్ట్ వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవీందర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుంచి సుమారుగా 17,000 మంది సిబ్బంది చాలీచాలని వేతనాలు తీసుకుంటూ శ్రమ దోపిడి గురవుతున్నారని అన్నారు గత నెలలో నిరవధిక సమ్మె చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 20 రోజులలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ హామీలు అమలు చేయలేదని అందువలన మహాధర్నా చేయలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఇలాంటి సేవలు లేకుండా బేషరతుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యం, హెల్త్ కార్డులు , ఆరోగ్య భీమా ఎక్స్గ్రేషియా తదితర హక్కులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తేదీన హైదరాబాదులోని డైరెక్టర్ హెల్త్ (డీ.హెచ్) కార్యాలయం ముందు మహాధర్న కార్యక్రమం ఉంటాది అన్ని చెప్పారు.ఈ కార్యక్రమం లోని జిల్లాలోని ఎన్.హెచ్.ఎం.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ అభిషేక్ , రాజేష్ గౌడ్ , స్పందన , డీ.మాధవ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కేటీఆర్ సంక్షేమ సభను విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

వరంగల్ : ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్ తో పాటు కార్పొరేటర్,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ఇంచార్జ్ బాధ్యులతో ఎమ్మెల్యే నన్నపునేని సమావేశం ఏర్పాటు చేసి రేపు ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్లో జరగనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన మరియు సంక్షేమ సభకు మంత్రి కేటీఆర్ విచ్చేయుచున్న సందర్భంగా స్వాగత ఏర్పాట్లు,సభ విజయవంతంపై నాయకులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్...



## రావు పద్మ సమక్షంలో బిజేపి పార్టీలో చేరికలు

హనుమకొండ (వాయిస్ టుడే): గురువారం ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నుండి కాకతీయ యూనివర్సిటీకి చెందిన పూర్వ విద్యార్థులు కె. నవజీవన్ మరియు అతని అధ్వర్యంలో 15మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరందరికీ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో తిరుపతి, అశోక్, మోహన్, రామ కృష్ణ , రాందాస్, అనిల్, తరుణ్, కుమార్, శివ, తదితరులు ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు తోపుచేర్ల మధు సుదన్, కురీమిండ్ల సది, తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామానికి చెందిన నలుగురు పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపిక






నర్సం పేట (వాయిస్ టుడే): బుధవారం విడుదలైన పోలీస్ ఫలితాలలో నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన నలుగురు పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైనట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ గురువారం మీడియాకు తెలిపారు. సివిల్ కానిస్టేబుల్ గా పొదిల శ్రావ్య, ఫైర్ కానిస్టేబుల్ గా జనగాం వినయ్, అల్లి అనిల్, టిఎస్ ఎస్ పి పోలీస్ కానిస్టేబుల్ గా బండారి సృజన్ ఎంపికై గురిజాల గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామ ప్రజలు సైతం వారిని అభినందించారు.

# ఆడబిడ్డల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ సాధిస్తాం

**- బతుకమ్మ చీరల పంపిణీ చేసిన నన్నపునేని**



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందించునున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 32వ డివిజన్ భగత్ నగర్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వనా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందించనున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు పెద్దన్నల ముసలి వాళ్లకు పెద్ద కొడుకుల మారి దసరా బతుకమ్మ పండుగ నాడు వాళ్ళ ముఖాల్లో సంతోషాలు వెల్లువిరియాలని బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని కేసీఆర్ అభివృద్ధి సంక్షేమాన్ని యావత్ తెలంగాణ ప్రజలకు అందిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతో బిఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్ సాధించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీర్వాదంతో రెండోసారి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న తనని గొప్పగా గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మరవి,కుడా డైరెక్టర్ మొడెం ప్రవీణ్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్ రాంకి యాదవ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రోజే ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేస్తాం

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట (వాయిస్ టుడే) : ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రము లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అని విమర్శించే స్థాయి అక్కడ కెసిఆర్ కు ఇక్కడ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి లేదు అని అన్నారు..ఊరికి ఒక్కటి రెండు దళిత బంధువులు ఇచ్చి పార్టీ మారుతే పథకాలు అమలు చేస్తామని దిగజారుడు రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే!!

నేను చేసిన పనులు చెబుతున్నా రాసుకో... చెన్నారావుపేట మండలంలో ప్రతి గ్రామంలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం ,ఇంటి స్థలాలు ఇచ్చాం,ఆరోగ్యశ్రీ ఇచ్చాం, ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చాం, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చాం , నీలా పార్టీ మారిన వారికి పథకాలు అమలు చేస్తామన్న చిల్లర రాజకీయాలు చేసిన వాళ్ళము కాదు. రాజకీయాలకతీతంగా 42 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రాజకీయం చేస్తూ అనేక స్థాయిలో పదవుల్లో ఉన్న లేకపోయినా, అధికారం ఉన్న లేకపోయినా ఈ ప్రాంత ప్రజలకు వెన్ను దన్నుగా ఉన్న చరిత్ర నాది.. చెన్నారావుపేట కేంద్రానికి కోపాకుల చెరువు నుండి రెండున్నర కిలోమీటర్లు పైపులైన్లు వేసి మంచినీరు అందించిన ఘనత నాది తొమ్మిదేళ్ల అధికారంలో మూడేళ్ల కార్పొరేషన్ చైర్మన్, ఐదేళ్ల ఎమ్మెల్యేగా కొనసాగిన నీవు ఈ మండలంలో చేసింది ఏంటో ఇక్కడి ప్రజలు చూశారు... వారం రోజులు పదవి కాలం పెట్టుకుని వంతెనలు కడతానంటూ కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు.

నువ్వు నీ ప్రభుత్వం అభివృద్ధి చేసేదే అయితే తొమ్మిదేళ్లుగా వంతెనలు ఎందుకు కట్టలేదు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని అధికారంలోకి వచ్చిన నీ పార్టీ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టేయలేకపోగా గత శాసనసభ సమావేశాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇంటికి ఐదు లక్షలు ఇస్తామని, చెప్పుకొని చివరికి మూడు లక్షలు గృహలక్ష్మంటూ అది బీఆర్ఎస్ వాళ్లకి ఇస్తామంటూ చెప్పుకోవడం, పార్టీలు మారితే ఇస్తామని హామీలు ఇవ్వడం మీ నీతిమాలిన రాజకీయలకు నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు , కాంగ్రెస్(ఐ) పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి నెల ప్రతి నెల గృహినికి 2500 రూపాయలు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామనిలి, రైతు భరోసా పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం ఎకరాకు 15 వేల చొప్పున రైతుకు 12000 చొప్పున రైతు కూలీకి ఇవ్వడంతో పాటు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామనిలిగృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తామని,లి ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇస్తూ 5 లక్షల రూపాయలు ఇస్తామని, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు 5 లక్షల రూపాయల ఇల్లు పథకం అమలు చేస్తామనీ,లి యువతవికాసం పథకంలో భాగంగా విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్య భరోసా కార్డు ఇచ్చి పోటీ పరీక్షలకు శిక్షణ పొందే వారికి అవకాశం కల్పిస్తామని ఇంటర్నేషనల్ ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ గతంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేసినట్లుగా ఏర్పాటు చేస్తామని,లి చేయుట పథకంలో భాగంగా వృద్ధులకు దివ్యాంగులకు డికంతులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు సైతం అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయల చొప్పున పెన్షన్ సహకారం అందిస్తామని అంతేకాకుండా 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొనుటకులి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని రాబోయే శాసనసభ ఎన్నికల్లో 60 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఉర్రూతలుగున్నారని, కాంగ్రెస్ గెలుపు ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు NSUI నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ నూతన కార్యాలయా ఏర్పాట్లు సందర్శించిన ఎమ్మెల్యే చల్లా

పరకాల (వాయిస్ టుడే) ఈ నెల 9న పరకాలలో మంత్రివర్యులు కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభం చేయనున్న పరకాల మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్ల, అధికారులు, బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపీపీ

పరకాల (వాయిస్ టుడే) గీసుకొండ మండలం కొనాయి మాకుల గ్రామంలో పలువురు మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను బుధవారం స్థానిక ఎంపీపీ భీమ గాని సౌజన్య పంపిణీ చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఎంపీపీ సౌజన్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ పాదయాత్ర కార్యక్రమము విజయవంతము చేయాలనీ గోడ పత్రికలు విడుదల



మక్తల్ అక్టోబర్ 05 (వాయిస్ టుడే): అందులో భాగంగా నే మాదిగల విషరూప మహాసభ ను విజయవంతం చేయడము కోసం మాన్యశ్రీ మందకృష్ణ అలంపూర్ నుండీ పాదయాత్ర ని అన్ని గ్రామాలకు ప్రచానిమిత్తం పాదయాత్ర ని నిర్వాయించారు. ఏ బి సి డి వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు 29. సంవత్సరాలు గడిచిన వర్గీకరణ చేయలేదు. కాబట్టి. ప్రస్తుత శీత కాల పార్లమెంట్ సమావేశం లో వర్గీకరణ బిల్లు వెంటనే అమలు చేయాలనీ కోరడ మైనది. ఈ కార్యక్రమం లో. ఎం.ఎస్.పి జిల్లా నాయకులు పోర్ల హన్మంత్. మక్తల్ మండల ఇంచార్జ్ హెచ్ వెంకటేష్. మక్తల్ మండలం అధ్యక్షులు బీమేష్. బొంబాయి అంజప్ప. ఉట్కూరు మాజీ సర్పంచ్. కె. గోపాల్. మారుతీ. బి. ఆంజనేయులు.దండు అంజిభూమా రెడ్డి.కృష్ణయ్య. టైలర్ రాజు. కాచవర్ కృష్ణయ్య. మార్కండేయ. పెంటర్ అంజప్ప. పెద్ద పోర్ల లక్సయ్య. జగ్గాలి అంజప్ప. తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ స్పోర్ట్స్ కేట్ పంపిణీ



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలం సింగారావు పేట్,భూపతి పూర్ మరియు రాయికల్ పట్టణంలోని కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కిట్ ల ముఖ్య ఉద్యేషం క్రీడల్లో యువతను ముందుకు తీసుకెళ్లి మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడాలని సమైక్యతను మానసిక ఉల్లాసాన్ని పోటీ తత్వాన్ని అలవరుకొని మంచి బాటలో యువతరం నడిపెందుకే జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేశారు.

# ఐటీ మినిస్టర్ పర్యటన వేళ రేపు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ .వి.రంగనాథ్

హనుమకొండ (వాయిస్ టు డే): తేది 06-10-2023 పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న కల్వకుంట్ల తారక రామారావు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్, ఐటి మరియు పారిశ్రామిక వాణిజ్య శాఖ మంత్రి పర్యటన సందర్భంగా వరంగల్, హన్మకొండ మరియు కాజీపేట ట్రై సిటి పరిధిలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాని ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి. రంగనాథ్, గురువారం వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా 06-10-2023 ఉదయం 09.00 నుండి రాత్రి 08.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కోనసాగుతాయి.

### భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు

1. ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.మరియు భూపాలపల్లి పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.

2.భూపాలపల్లి మరియు పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పీరిలు గొర్రెకుంట వెళ్ళవలెను.

3.సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. మంత్రి పర్యటనలో ఎలాంటి వాహన ములు సిటి లోపలికి అనుమతించబడవు.



### వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు

1.ములుగు మరియు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.

2.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

3.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, -అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.

4.వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి. వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.



## ఆందోళన చేపట్టిన పెరుకవాడ 33వ డివిజన్ ప్రజలు

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ తూర్పు 33 వ డివిజన్ పెరిక వాడ లో ఆందోళన చేస్తున్న బాధితులకు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు . ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ పేదలకు అందించిన ప్రభుత్వ భూమిలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి, ఆ ఇండ్లను భూమి పట్టాదారులకు అందజేయక పోవడం అన్యాయమని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించే సమయంలో మొదటి ప్రాధాన్యతగా ఆ భూమి పట్టాదారులైన వారికి అందిస్తామని చెప్పి హామీ ఇచ్చి ఇప్పుడు లబ్దిదారుల జాబితాలో వారి పేర్లు లేకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందించడం బాదాకరమని అన్నారు.

అడుగడుగునా వరంగల్ కు అన్యాయం చేస్తూ, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో నిజమైన లబ్ధిదారులను మోసం చేస్తూ మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని వరంగల్ వస్తున్నారని ప్రశ్నించారు. పట్టాదారులకు ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇకనైనా కెటిఆర్ తన నిర్ణయాన్ని మార్చుకొని మొదటి పట్టాదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ప్రదీప్ రావు తన సంపూర్ణ మద్ధతు బాధితులకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందా శ్రీనివాస్, చిలువేరు రాజేందర్, ముత్తినేని శ్రీనివాస్, ముద్దసాని కృష్ణ, జిలకర వీరస్వామి, ఓడపెల్లి వీరన్న, ఘనపురం శ్రీనివాస్, చుచ్చృష్ణ, జిలకర వీరస్వామి, ఓడపెల్లి వీరన్న, ఘనపురం శ్రీనివాస్, చుంచు కేశవ్, రాజేష్ ఉపాధ్యాయ, పాశికంటి శంకర్, కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కే.టి.ఆర్.పర్యటన కు విస్తృత ఏర్పాట్లు జిడబ్లుఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

### క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

గ్రేటర్ వరంగల్ ( వాయిస్ టుడే): రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కే.టి.ఆర్. శుక్రవారం నగర పర్యటన సందర్భంగా పక్కద్బందిగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిడబ్లుఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. గురువారం మంత్రి పర్యటించి ప్రారంభీంచు, శంకుస్థాపన, సభ జరిగే ప్రాంతాల్లో కమీషనర్ ఏర్పాట్లను పరిశీలించి మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్, మడికొండలో ప్రారంభించనున్న క్వాడ్ రాంట్ ఐటి టెక్నాలజీస్, రహదారుల భవనాల శాఖ అతిధి గృహం, లక్షర్ బజార్ లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ప్రారంభించే సీఎం అల్పాహారం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. కేటాయించిన విధులను సంబంధిత అధికారులు అంకితభావంతో నిర్వర్తించాలని, మంత్రి పర్యటన ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా ఖిలా వరంగల్ లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిపి వెంకన్న, సీ.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్.ఓ రమేష్, డిసిపి ప్రకాష్ రెడ్డి డి.సీ రవీందర్, , ఈ.ఈ.లు రాజయ్య , శ్రీనివాస్, సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన అన్నా-చెల్లి



వాయిస్ టుడే (నర్సంపేట): చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో నివసిస్తున్న చిలువేరు రవి-రమ(స్వగ్రామం కమ్మపెల్లి)దంపతుల కుమారుడు కుమార్తె చిలివేరు శ్రీకాంత్,వినీత ఇద్దరు నిన్న బుధవారం రోజున విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించారు. బీద కుటుంబంలో పుట్టి ,ఉన్నత విద్యను అభ్యసించి, కష్టనష్టాలను అధిగమించి, ఉద్యోగాన్ని సంపాదించిన అన్న చెల్లిని గ్రామస్తులు అభినందించారు.

## కరెంట్ మోటారు దొంగలను పట్టుకొన్న పోలీసులు

వరంగల్ (వాయిస్ టుడే): ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో కరెంట్ మోటార్ల దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 13 కరెంట్ మోటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన డిసిపి.రవీందర్ రవీందర్ తెలిపారు మామునూర్ ఎసిపి సతీష్ బాబు, సీఐ. మహేందర్ ని ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బంది ని ఈ సందర్భంగా డిసిపి అభినందించారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 6 అక్టోబరు, 2023

## సింగరేణిలో గైర్హాజరుతో డిస్మిస్ అయిన కార్మికులకు మళ్ళీ నియామకం కోసం అవకాశం

**జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ & పిఎం శ్రీ బి.హనుమంత రావు**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 5 (వాయిస్ టుడే): సింగరేణి సంస్థ నందు పనిచేస్తూ 01.01.2019 నుండి 31.12.2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరైనందుకు డిస్మిస్ అయిన మాజీ ఉద్యోగులను తిరిగి మళ్లీ కంపనీ నందు నియామకం కోసం కంపనీ తెలిపిన ప్రమాణాలు కలిగిన వారిని హైపర్ కమిటీ చే రివ్యూ చేయుటకై ధరఖాస్తు చేసుకోవలసినదిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ & పిఎం శ్రీ బి.హనుమంత రావు గారు పత్రికా ప్రకటనలో ఈ విధముగా తెలిపారు.

ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ & పిఎం శ్రీ బి.హనుమంత రావు గారు మాట్లాడుతూ 01.01.2019 నుండి 31.12.2022 వరకు అనధికారికంగా గైర్హాజరైనందుకు డిస్మిస్ అయిన మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని బదిలీ వర్కర్ కేటగిరీ-1 నియామకం కోసం క్రింద తెలిపిన ప్రమాణాలను కలిగి ఉండాలి అని తెలిపారు.

- 01.01.2019 నుండి 31.12.2022 వరకు అనధికారికంగా గైర్హాజరైనందుకు తొలగించబడి మరియు 01.04.2023 నాటికి 46 సంవత్సరాలు మరియు అంతకంటే తక్కువ వయస్సు గలిగి ఉండాలి.
- డిస్మిస్ అయిన కాలానికి ముందు 5 సంవత్సరాలలో ఏదయినా 2 సంవత్సరాలు కనీసం 100 మస్టర్లు కలిగి ఉండాలి.
- బదిలీ వర్కర్ (UG), క్యాట్. Iగా తిరిగి నియామకం కోసం మెడికల్ ఫిట్‌నెస్‌కు కలిగి ఉండాలి.

పైన తెలిపిన ప్రమాణాలు కలిగిన అనధికారికంగా గైర్హాజరైనందుకు తొలగించబడిన మాజీ ఉద్యోగులు

బదిలీ వర్కర్ (UG), కేటగిరీ -1 గా మళ్లీ నియామకం కోసం తమ దరఖాస్తులను నిర్దిష్ట ప్రోఫార్మా (Annexure-I)లో మాజీ ఉద్యోగి చివరిగా పనిచేసిన సంబంధిత గని/విభాగ అధిపతికి, ఒకవేళ, మాజీ ఉద్యోగి చివరిసారిగా పనిచేసిన గని మూసివేయబడితే అటువంటి మాజీ ఉద్యోగులు తమ దరఖాస్తులను తేదీ 31.10.2023 Nలోగా గనుల మేనేజర్/ఏజెంట్/ ఉన్నతాధికారులను సమర్పించాలి అని తెలిపారు.



## కొంగు పట్టుకుని బిచ్చాం ఎత్తుకుంటున్నాం అయ్యా కేసీఆర్ సార్ స్పందించండి

**మధ్యాహ్న భోజన పథకం కార్మికుల విజ్ఞప్తి**

**ఎనిమిదవ రోజుకు చేరిన నిరవదిక సమ్మె**

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలని**

రాయికల్(వాయిస్ టుడే): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకంకార్మికులయూనియన్(సి ఐ టి యు) అధ్వర్యంలో నిరవదిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం ముందట సమ్మెకు సమ్మె శిభిరం నుండి ర్యాలీగా కొంగు పట్టుకుని బిక్షాటన చేశారు. దిక్కులేక ఆర్థిక స్తోమత లేక బిక్షాటన చేస్తున్నాం అని అన్నారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జి.వో ఎంఎస్.నెం.? 8 ప్రకారం ఏరియర్స్ సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేసు. కోడి గుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని గ్యాస్ కు సబ్సిడీకి ఇస్తు, మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు. మరియు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫామ్ ఇస్తు, సామాజిక భద్రత కల్పించి పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. మరియు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్చంద సంస్థలకు ఇవ్వద్దు. కనీస వేతనం రూ 26,000 ప్రమాద భీమా రు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో చిలి వెరి లక్ష్మి, లవుద్య నిలాబాయి, గుండ శంకరమ్మ, దొంతుల పద్మ,కల్లూరు రాధ, మ్యకల శారద, వాసాల కమల ఆత్రం గంగామణి తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి**

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 5: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల మున్సిపల్ పరిధిలోని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో రానున్న బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పలువురు మహిళలకు పంపిణీ చేయడంతో పాటు గ్రామంలోని పలు గ్రామాలలో నిర్మించిన క్రీడ ప్రాంగణాలకు సంబంధించిన వివిధ పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలోని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు కడతాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆస్కా రవి, ఎంపీడీవో భాస్కర్ శర్మ ఎంఈఓ ప్రభుదాస్ టిఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు గ్యారంటీ కార్డు తీసుకవెళుతున్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

**అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ దైర్యంగా ఉండండి:ఎడవల్లి కృష్ణ**

**ప్రతి గ్రామములో ఎడవల్లి కృష్ణకి బ్రమ్మారథం పట్టిన ప్రజలు**



**(భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 5 వాయిస్ టుడే)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం రెగళ్ళ గ్రామపంచాయితీ లో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు అధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని మునియా తండా,సూర్యతండా, దుదీయాతండా,హర్యతండా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమములో ప్రతి ఇంటి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క అరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ,వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మి కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దు,ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుంది గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుంది, ఇందిరమ్మ ఇళ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు అందిస్తుంది, చేయూత 4000వేల రూపాయలు నెలసరి ఫించిన్,10లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా అందిస్తుంది, రైతుభరోసా ప్రతి ఏటా రైతులకు,కౌలు రైతులకు 15000వేల రూపాయలు మరియు వ్యవసాయ కూలీలకు 12000రూ, వరి పంటకు 500రూ బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500రూ వారి ఖాతాల్లో జమ అవుతుంది, 500రూ గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుంది తెలిపారు ఈ కార్యక్రమములో ప్రతి గ్రామములో ప్రజలు ఎడవల్లి కృష్ణ కి బ్రమ్మా రథం పట్టారు పూలమాలలతో సన్మానం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని వారి గోడు చెప్పుకున్నారు,రేవంత్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ గ్యారంటీ కార్డు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి చెరవెస్తమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యం రెండే రెండు నెలల్లో సోనియమ్మ నాయకత్వంలో కేంద్రంలో,రాష్టం లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యంనీ ఎడవల్లి కృష్ణ తెలిపారుద.

ఈ కార్యక్రమములో నియోజకవర్గ బి.బ్లాక్ డెలికేట్ రాయల శాంతయ్యా కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్,కొత్తగూడెం పట్టణ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్,కాంగ్రెస్ నాయకులు సాంబయ్య,దుబ్లో,బాలాజీ,జానకి రామ్,నునవత్ మురళి,దరవత్ రమేష్,మంజి,రుప్ల,దేవుల,మురళి,దన్ సింగ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు

## కారుణ్య నియామక పత్రం అందజేసిన జిఎం పర్సనల్ బసవయ్య



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 5 (వాయిస్ టుడే): గురువారమున, సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ & ఆర్‌సి గారి ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి శ్రీ కె. బసవయ్య గారు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా కే.బసవయ్య మాట్లాడుతూ.. మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్ర శేఖర రావు గారి మరియు సిఎండి శ్రీ ఎన్.శ్రీధర్, ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా ఈ రోజు ఇద్దరికి (పిల్లి శివ ప్రియాంక, జి.నవీన్ లకు ) నియామక పత్రాలు అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ.... నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు ముఖ్యముంత్రి శ్రీ కె. చంద్ర శేఖర్ గారికి మరియు సింగరేణి సి&ఎండి శ్రీ ఎన్ శ్రీధర్ గారికి, డైరక్టర్(పా) శ్రీ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఉత్తర్వులు అందచేసిన జిఎం పర్సనల్ శ్రీ కె బసవయ్య గార్లకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రముంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సికే.బసవయ్య గారితో పాటు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డివై.పిఎంలు సుశీల్ కుమార్, జికే.కిరణ్ కుమార్, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ లు అజీజ్, స్వప్ననీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.

## ప్రభుత్వం సిపిఐ కేంద్రాలను ప్రారంభించాలి



మక్తల్ అక్టోబర్ 05 (వాయిస్ టుడే): దళారులతో నష్టపోతున్న పత్తి రైతులు ఆరుగాలము కష్టపడి పండించిన పత్తి పంటను దళారుల పాలవుతుంది చేతికొచ్చిన పత్తి పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వము సిసిఐ కేంద్రాలను ప్రారంభించలేదు గిట్టుబాటు ధర ఇవ్వను లేదు దీని ఆసరాగా చేసుకొని దళారులు వారి ఇష్టం వచ్చినట్లు తక్కువ ధరకు పత్తి పంటను కొనుగోలు చేస్తుండడంతో రైతులబోధిబోమని బాధను వెలకక్కుతున్నారు మేము ఇచ్చేది ఇదేదరని ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోమని ఇష్టముంటే ఇవ్వండి లేకుంటే లేదు అని రైతులను దళారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు వారు జోకిందే తూకం ఇచ్చిందే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అధికారులు పట్టించుకోవడం లేదు వానలకు ఎండలకు ఎంతో నష్టపోయి పంట పండించిన తర్వాత దళారుల పాలవుతుంది అని రైతులు దిగాల్ చెందుతున్నారు ఇకనైనా ప్రభుత్వము సిసిఐ కేంద్రాలు ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఒకవేళ ప్రభుత్వ మొండి వైఖరి అవలంబిస్తే రైతు పచ్చపాతిగా సీసీఐ కేంద్రాలను ప్రారంభించే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుగుదేశం పార్టీ హెచ్చరిస్తుంది మధుసూదన్ రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రైతులు కిష్టారెడ్డి రాములు కృష్ణయ్య సాయి రెడ్డి రాజు లింగప్ప తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకుడికి సత్కారం



మక్తల్ అక్టోబర్ 05 (వాయిస్ టుడే) : మఖ్తల్ పట్టణంలోని శ్రీ సత్య సాయి మందిరంలో గత 12 సంవత్సరాల నుండి సేవలందిస్తున్న తప్ప నరసింహులు దండు గ్రామం కుమారుడు ఆనంద్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కాగా.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. సత్యసాయి చిత్రపటాన్ని అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి, ఉద్యోగరీత్యా రాణించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ బి భాస్కర్, శుభోదయం వెంకటేష్ ,జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల బరిలో జనసేన



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి జనసేన పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వేముల కార్తిక్ తెలిపారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్తిక్ మాట్లాడుతూ తెలంగాణా లో 32 స్థానాల్లో పోటీ ఉంటుందని, భవిష్యత్ లో టీడీపీ తో పొత్తులు ఉండే అవకాశం ఉండొచ్చు అని అన్నారు. అలాగే ఎలక్షన్స్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ వారాహియాత్ర కూడా కొత్తగూడెం లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం జనరల్ సెక్రటరీ దేవా గౌడ్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల బ్రహ్మం, టౌన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, లక్ష్మీదేవిపల్లి మండలం ప్రెసిడెంట్ మార్గం సందీప్, నారసాని అనిల్, మెగా ఫాన్స్ ప్రెసిడెంట్ ఖాసిం, కమిటీ సభ్యులు ప్రసాద్ గౌడ్, రాకేశ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొర్రాయిపల్లె గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు



ముస్తాబాద్ అక్టోబర్ .05 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మొర్రైయి పల్లె గ్రామం.బిఆర్ఎస్ .పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు మాజి సర్పంచ్లు గ్రామస్తులు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గృహలక్ష్మీ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను అందించిన మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్, అధికారులు. నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ కృష్ణ వైదిక ధర్మ పీఠం వేద పాఠశాల చైర్మన్ శీర్ల కృష్ణమాచార్య చేతులమీదుగా గురుపాద పూజా



కామారెడ్డి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): విశ్వ జ్యోతిర్లింగ పిఠాది పతికి శ్రీ రామ కృష్ణ వైదిక ధర్మ పీఠం వేద పాఠశాల చైర్మన్ శీర్ల కృష్ణమాచార్య చేతులమీదుగా గురుపాద పూజా కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి 13వ వార్డ్ టెక్రియాల్ వినాయక నగర్ లో జరిగిన పాద పూజా కార్యక్రమంలో ముఖ్య అతితులు విశ్వ జోతిర్ లింగ పిఠాదిపతి విశ్వతపస్వి అస్టావదాని త్రిశతాదిక విగ్రహ ప్రతిస్టాఆచార్య డాక్టర్ బ్రహ్మర్శి రామదుగు నరసింహ్మ ఆచార్య స్వామిజీ హాజరు అయి మాట్లాడుతూ. ఎదర్మం లోనైనా మనిషిని ప్రేమించకుంటే, వారికీవారే శిక్ష వేసుకున్న వారవుతారు. నీకొరకు త్యాగం చేసి వచ్చిన భార్యని ఏనాడు దుర్భాషాలాడకుండా ఉండాలి. తల్లి తండ్రిని దూశించ కూడదు. చేడుశాంగత్యం చెయ్యకూడదు, సాదుసత్పురుషుల దర్శనం వలన మనోవికారాన్ని ధుర్బుద్ధిని వీడే భాగ్యం లభిస్తుంది అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విశ్వకళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య గిన్నిస్ వరల్డ్ గ్రహీత సహస్ర మహోత్సవ సామ్రాట్ పాల్గొన్నారు. వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు జోన్నోజు నాగరాజు ఆచార్య, ఉప ఉపాధ్యాయులు, పూర్ణఆచార్య శిష్య బృందం భక్తులు పాల్గొన్నారు.

# పోరాటాలు ద్వారానే అంగన్వాడీ సమస్యలు పరిష్కారం

**సమ్మెలో పాల్గొన్న అందరికి ధన్యవాదాలు**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**

**మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న అంగన్వాడీలు**

**సమ్మె విరమణ చేస్తూ ఐసీడీస్ పీడీ విజేతకు జాయినింగ్ రిపోర్టు అందజేత**





భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రం లో 24 రోజులు పాటు అంగన్వాడీ లు నిరవధిక సమ్మె కారణంగా ప్రభుత్వం స్పందించి మంత్రి హరీష్ రావు, సత్యవతి రాథోడ్ సమస్యలు పరిష్కారం కోసం హామీ ఇచ్చిన మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జాక్ సమ్మె విరమణ చేస్తూ ఈ రోజు జిల్లా ఐసీడీస్ పీడీ విజేత కు లెటర్ ను అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా నాయకులు రెడ్డి అరుణ, గొనే మణి, అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ సభ లో ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి ల పోరాటం తెలంగాణ లో చరిత్ర సృష్టించారనీ, 24 రోజులు పాటు ప్రభుత్వం అనేక నిర్బందాలు పెట్టిన ఉద్యమ స్పూర్తితో ఏఐటీయూసీ, సీఐటీయూ రాష్టం లో మిలిటెంట్ పోరాటాలు చేస్తే ప్రభుత్వం ఉద్యమ సమయంలో చర్చలు జరపం అన్న వారి తో నే చర్చలు జరిపి డిమాండ్ లు కొంత వరకు సాదించేందుకు పోరాటాలు ప్రధాన కారణం అని అన్నారు. ఉద్యమం లో భాగంగా 48 ఏళ్ళు బట్టి లేని రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ 2 లక్షలు, బీమా 2 లక్షలు, పీఆర్సీ, ఐ ఆర్, మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా, వేసవి సెలవులు, సాధించిన ఘనత ఈ సమ్మె ప్రభావం వల్ల కలిగిందని అన్నారు. రానున్న రోజుల్లో అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులకు గా పదోన్నతి సాధనే ప్రధాన లక్ష్యంగా ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తోంది అని ఎప్పుడు అన్నారు. ఈ సమ్మె కు సహకారం అందించిన ప్రెస్, రాజకీయ పార్టీలు కు, ప్రజా సంఘాలు కు, ఏఐటీయూసీ నాయకులు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ లు ఆనందాన్ని పంచుకొంటూ మిఠాయి లు పంచుకొంటూ ఉద్యమ అనుభవాలను పంచుకున్నారు. ఏఐటీయూసీ నాయకుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, గొనే మణి, రెడ్డి అరుణ, బుక్యా లలిత, విజయ, ఇందిరా, సంధ్య, భారతి, సునీత, జయ, సావిత్రి, , మాధవి, రూప, సుజాత, పాల్గొన్నారు.



## కళాకారుల పాత్ర వెలకట్టలేనిది

### బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర వెలకట్టలేనిదని, రాష్ట్రం సాధించడంలో వారు చేసిన కృషి మరువలేనిదని, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటంలో కళాకారుల త్యాగాలు వర్ణించలేనివని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావు అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా చల్మెడ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏ విషయాన్ని అయిన చక్కగా అర్థం చేయించడంలో కళాకారులు ముందుంటారని, అలాంటి గొప్ప కళలు నేడు అంతరించిపోతున్నాయని, అంతరించిపోతున్న కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కళాకారుల సంక్షేమం కొరకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. కళలకు పుట్టినిల్లుగా చెప్పుకునే రాజన్న సిరిసిల్ల జిల్లాలో సి.నారాయణ రెడ్డి, మిద్దె రాములు వంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎంతో మంది కళాకారులు ఉన్నారని, అలాంటి గడ్డ మీద జన్మించినందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కళాకారుల సంక్షేమానికి తనవంతు కృషి తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం చల్మెడను కళాకారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు చల్మెడ కు రుణపడి ఉంటామంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ

### కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థులతో నిరసన ర్యాలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడానికి నిరసిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ అధికార బలంతో చెయ్యని తప్పులకు అక్రమ కేసులను నమోదు చేసి అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం జరిగిందని, అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన బాబుపై అధికార బలంతో జగన్ ప్రభుత్వం అక్రమ కేసులకు తెరదీసిందని ఈ కేసులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో సైబరాబాద్ ను నిర్మించి అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని, ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో నాడు చంద్రబాబు నాయుడు ఆలోచనతోనే సాధ్యమైందని అన్నారు. టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగించు కోవాలో ఇంజనీరింగ్ విద్య యొక్క ప్రాధాన్యత మహిళల అభివృద్ధికి అక్షరాస్యతకు మహిళా సాధికారికకు పెద్దపీట వేసిన వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించడం సిగ్గుచేటని ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అంటే కోట్లాదిమంది ప్రజలకు అభిమానం ఉన్నదని వారికి త్వరలోనే బెయిల్ వస్తుందని రానున్న రోజుల్లో టిడిపి అధికారం చేపట్టిన తర్వాత దానికి తగిన బదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంటు అధ్యక్షులు మోతే రాజిరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి, రాజు,నవీన్, సతీష్,మైపాల్, సందీప్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు

### 20 మందికి పైగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు

### ఫలించిన కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ కృషి

### డిఎస్పీ నాగేంద్ర చారి కి రుణపడి ఉంటాం-అభ్యర్థులు



వేములవాడ, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులలో 21 మందికి నిన్న వెలువడిన తెలంగాణా పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల లో వివిధ కానిస్టేబుల్ విభాగాలలో ఉద్యోగాలు వచ్చాయి. ఈ సందర్భంగా యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గౌడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలనుండి యువతకు యువ ఫౌండేషన్ ద్వారా ఉచిత ఫిజికల్ శిక్షణ తో పాటు మోటివేషన్ క్లాస్ లు ఇస్తున్నాం అని, ఇప్పటి వరకు యువ ఫౌండేషన్ నుండి 40 మంది పోలీస్, ఆర్మీ ఉద్యోగాలు సాధించారు అని,నిన్న వెలువడిన ఫలితాల లో సివిల్ కానిస్టేబుల్ -5, ఆర్ముడు రిజర్వ్ (ఏఆర్)-9,తెలంగాణా స్పెషల్ పోలీస్ ( టి ఎస్ ఎస్ పి)-7 మొత్తం 21 మందికి ఉద్యోగాలు వచ్చాయి అని,దేశ సేవ కోసం తన వంతుగా యువ ఫౌండేషన్ నుండి యువకులను ఉద్యోగార్థులు గా తయారు చేస్తున్నాను అని, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి భవిష్యత్తు కోసం మార్గ నిర్దేశం చేయటం లో యువ ఫౌండేషన్ సహకరిస్తుంది అని,అభ్యర్థులు ఉద్యోగాలు సాధించటం చాలా ఆనందం వుంది అని, శిక్షణ కు ఉన్నతధికారుల సహకారం మరువలేనిది అని,ఈ 2023 బ్యాచ్ శిక్షణ లో మాకు సహకరించి, అభ్యర్థుల కు పలు సూచనలు చేసి, అభ్యర్థుల కు ఉచిత స్టడీ హాల్ వసతి కల్పించిన వేములవాడ డి ఎస్పీ నాగేంద్ర చారికి నేను, అభ్యర్థులు ఎప్పటికి రుణపడి ఉంటాం అని, ఉచితంగా స్టడీ హాల్ ఇచ్చిన సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజశేఖర్ ను పోలీస్ ఉన్నతధికారులు, తోటి సిబ్బంది అభినందించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## కొండరెడ్లకు ఓటు హక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు

### ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజకుమార్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 5 (వాయిస్ టుడే): కొండకోనల్లో నివసించే కొండారెడ్లకు ఓటు హక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని టెక్ మహీంద్రా లెర్నింగ్ కేంద్రంలో ఓటు హక్కు నమోదు, ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లాలలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలు కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండారెడ్లుకు ఓటు హక్కు కల్పనకు జిల్లాలో చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు వల్ల 692 మంది ఓటు హక్కు పొందారని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఓటు హక్కు కల్పనకు ఎన్నికల సంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలానికి చెందిన కొండరెడ్లు ప్రదర్శించిన గిరిజన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



**తాడెపు జ్యోతి ఎల్లం ఆధ్వర్యంలో చిప్పలపల్లి గ్రామంలో సర్పంచ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో చిప్పలపల్లి గ్రామం యాదవ సంఘము భవనం, స్కూల్ బిల్డింగ్ భవనం, రెడ్డి సంఘము భవనం, ప్రగతి ప్రాంగణం భవన భూమి పూజ కార్యక్రమం, గృహలక్ష్మీ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగింది, డబుల్ బెడ్ రూమ్ లు ప్రారంభించిన మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్.పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు మాజి సర్పంచ్లు ఉప సర్పంచ్లు చిప్పలపల్లి గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**

**- ముస్తాబాద్ అక్టోబర్ .05 (వాయిస్ టుడే ప్రతినిధి)**



## దమ్ముంటే స్థానికులకు ఇళ్లు ఇవ్వాలి

### మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో మొండి చెయ్యి

### రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి

చేవెళ్ల...అక్టోబర్ 5(వాయిస్ టుడే) శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి శివారులో నిర్మించిన 1512 డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకు కాకుండా, కార్వాన్, యాకుత్ పుర నియోజకవర్గాల ప్రజలకు కేటాయించడాన్ని చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకు కేటాయించాలని బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నాకు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి హాజరై మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యాదయ్య, బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే స్థానికులకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల విలువ చేసే తమ భూముల్లో ఇళ్లు నిర్మించి, స్థానికేతరులకు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు? శంకర్ పల్లిలో నిర్మించిన ఇళ్లలో నియోజకవర్గానికి కేవలం 151 ఇళ్లు మాత్రమే కేటాయించడం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి స్థానికులకు ఇళ్లు కేటాయించాలని, లేని పక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు నాయకులంతా కలిసి స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. సమావేశంలో బీజేపీ చేవెళ్ల ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు సురేశ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజేందర్ సింగ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మొయినాబాద్, చేవెళ్ల, నవాబుపేట, షాబాద్ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, అనిశెట్టి సురేష్, హర్షవర్ధన్, నందు, రాజచంద్ర, ఎర్రోళ్ల రాజ్ కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లోకేష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి



వేములవాడ, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): పేదింటి ఆడబిడ్డల మూఖాలలో చిరునవ్వులు చూడాలని ప్రతి ఆడబిడ్డ సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డ కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన వేములవాడ పట్టణానికి దాదాపు 14 వేల బతుకమ్మ చీరల ను పంపిణీ చేయడం కోసం ఈ రోజు నుండి ప్రతి వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అధికారులతో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మన సంస్కృతి సాంప్రదాయాల కు పెద్దపీట వేస్తూ బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందని కేవలం బతుకమ్మ పండుగ కె కాకుండా రంజాన్ కు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోపా ను క్రిస్మస్ కు క్రైస్తవ సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం బట్టలను పంపిణీ చేస్తుందని గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేని విధంగా మహిళల సంక్షేమం ఆర్థిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల గురించి అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చిందని మహిళలు గౌరవప్రదంగా బతకాలి అని ఆసరా పింఛన్,బీడీ పింఛన్ ఒంటరి మహిళ పెన్షన్ వితంతు పెన్షన్, గృహలక్ష్మి పథకం వంటి పథకాలు తీసుకవచ్చి వారి ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో కృషి చేసిందని ఒక ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఒక పేదింటి తండ్రికి కష్టం కాకూడదు అని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు శ్రీకారం చుట్టి మేనమామ కట్నంగా ఒక లక్ష 116 రూపాయల ను అందించి ఒక పేదింటి కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ బాసటగా ఉన్నారని మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఇప్పటిలాగే రానున్న రోజుల్లో కూడా అందరి మహిళల దీవెనలు ఎల్లప్పుడు కెసిఆర్ పై ఉండాలి అని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ , కౌన్సిలర్లు బింగి మహేష్,గోలి మహేష్,జడల లక్ష్మీ శ్రీనివాస్, రెండుమిద్దల జయ సలీం, కో ఆప్షన్ సభ్యులు నీరేటి సువర్ణ మల్లేశం, నాయకులు పుల్కం రాజు ,కొండ కనకయ్య , మున్సిపల్ సిబ్బంది,వార్డ్ ల ఆర్పీలు,మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 6 అక్టోబరు, 2023

# మానాల గ్రామ అభివృద్ధి కోసం 100 కోట్లకు పైగా ఖర్చు చేశాం

**మీ తండాలో మీకే పాలన అప్పగించిన ఘనత కేసిఆర్ దే**

**మానాల గ్రామం, తండాల్లో పర్యటనలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**





రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామం,తండాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం, పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానాల గ్రామ ప్రజలు,మనాల తండా గ్రామ పంచాయితీల ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలు చల్లుతూ మంత్రికి నీరాజనం పలికి, గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి చే సేవలాల్ మహారాజ్ పూజ చేయించారు.

హనుమాన్ తండా గొర్రె గుండం రోడ్ 1.12 కోట్లతో పనులకు శంకుస్థాపన, మానాల రుద్రాంగి రోడ్ పై తాతమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులకు 2.20 కోట్లతో శంకుస్థాపన,మానాల మున్నూరు కాపు పటేల్ ఫంక్షన్ హాల్ లో గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ చేశారు. పలు కుల సంఘ భవన నిర్మాణాలకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీల అందజేశారు. అనంతరం 20 లక్షలతో నూతనంగా నిర్మించిన దేగావత్ తండా గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేశారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గానికి చివరి గ్రామమైన మనాల అంటే తనకు సొంత గ్రామంతో సమానంగా చూస్తానని,ఇక్కడి తండా ప్రజల కల్మషం లేని ప్రేమ తనకు ఇష్టమన్నారు. ఇవాళ మనాలా గిరిజన ప్రజల 762 కుటుంబాలకు 1750ఎకరాలు పోడు పట్టాలు పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇక నుండి మీ భూములకు మీరే రారాజులు అని, గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ ఒక్క కేసిఆర్ తోనే సాధ్యమయ్యింది అన్నారు. ఇది మరెవ్వరితోనూ సాధ్యపడదని మంత్రి స్పష్టం చేశారు. లంబాడీలు అంటే తనకు అత్యంత ఇష్టమని లంబాడీలు అబద్ధాలు ఆడరున్నారు. ఒక్క ఊరి కోసం వంద కోట్ల పైగా అభివృద్ధి పనులు జరిగాయనీ, మానాల ప్రజలను అంతా నా కుటుంబ సభ్యులలాగే చూసానని చెప్పారు. మానాల గ్రామంలో 11 కులాలకు సంఘ భవనాలకు తీజ్, సేవాలల్ భవనాలు 67 లక్షలు,60 లక్షలు ఇతర సంఘ భవనాలకు ఇచ్చామని మొత్తం ఒక్క గ్రామంలోనే 1.27 కోట్లు సంఘ భవనాలకు నిధులు ఇచ్చామని చెప్పారు. 16 తండాలు ఉంటే 4 గ్రామ పంచాయితీలు అధికారులు ప్రపోజల్ చేస్తే.. గిరిజన ప్రజల అభీష్టం మేరకు తాను 8 గ్రామ పంచాయితీలు చేయించాననీ అన్నారు.తీజ్ పండుగకు మహిళకు తీజ్ భవనాలు/సేవాలాల్ భవనం ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే ఇచ్చాం.రాష్ట్రంలో ఇట్లా ఎక్కడ లేదన్నారు. గృహలక్ష్మి పథకం ఇప్పుడు కొంత మందికి ,వచ్చే సారికి మిగిలిన వారికి ఇస్తామని, అర్హులై పెన్షన్లు రానివారికి కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. మీలో ఒక్కడిగా మీ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశాను. గిరిజన ప్రజల చిరకాల కోరికలను సీఎం కేసిఆర్ దయతో నెరవేర్చానని అన్నారు. మానాల గ్రామ, తండాల ప్రజల ఆశీర్వాదం కేసిఆర్ కు,తనకు ఎప్పుడూ ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు,గిరిజన ప్రజలు పాల్గొన్నారు.




## వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన సదస్సు

**రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా ప్రోత్సహించాలి**

**జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి,**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): కామారెడ్డి కలెక్టరేట్లు గురువారం ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయిల్ ఫామ్ లో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతు క్షేత్రాన్ని ఇతర రైతులు క్షేత్ర పర్యటన చేసే విధంగా చూడాలన్నారు. ఎకరానికి 50 ఆయిల్ ఫాం మొక్కలు ఉండే విధంగా నాటుకోవాలని చెప్పారు. వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో 8, 100 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి విజయ భాస్కర్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషం..

**27 ప్యాకేజ్ ఎత్తిపోతలకు శాశ్వత విద్యుత్ సౌకర్యం లేకపోవడం**

**అసంపూర్తి పనులకు ప్రారంభోత్సవం చేయడం సిగ్గుచేటు**

**50వేల ఎకరాలకు నీరంధించినట్లు నిరూపిస్తే ఆత్మహత్య చేసుకుంటా..**

**డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు.**

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో : నిర్మల్ జిల్ల కేంద్రంలోని డిసిసి అధ్యక్షులు కె శ్రీహరి రావు తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ అసంపూర్తి పనులను మంత్రులు కేటీఆర్ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలు ప్రారంభోత్సవాలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. దిలావర్ పూర్ మండలం గుండంపల్లి గ్రామం వద్ద 2008లో ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించిందని గుర్తు చేశారు. కానీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేర్లు మార్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతలకు రూ. 714 కోట్లతో ప్రారంభోత్సవాలు చేసి 50 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎత్తిపోతల పథకానికి శాశ్వత విద్యుత్తు సౌకర్యం లేదని, కేవలం వారం రోజుల కొరకు తాత్కాలిక అనుమతి తీసుకుని విద్యుత్తు ఏర్పాటు చేసారని విమర్శించారు. ఆయకట్టు 50 వేల ఎకరాల ఉంటే అక్కడే ఆత్మహత్య చేసుకుంటానని లేనట్లయితే పంపు హౌస్ లో మంత్రులు కేటీఆర్, ఐకె రెడ్డి దూకి ఆత్మహత్య చేసుకుంటారా అని ప్రశ్నించారు. ఎన్నికల షెడ్యూల్డ్ వస్తుందని హడావుడిగా రైతులను, ప్రజలను మోసం చేసేందుకు ప్రారంభించారని మండిపడ్డారు. ఎత్తిపోతలపై మంత్రులు పలికిన ప్రగల్బాలు వాస్తవమైతే తాను దేనికైనా సిద్ధమన్నారు. ఈ విషయంపై చర్చించేందుకు తాను ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, మీరు చర్చలకు వస్తారా అని సవాల్ విసిరారు. ఈతానాయిల్ ఫామ్, ఫ్యాక్టరీ నిర్మాణం నిర్మల్ మాస్టర్ ప్లాన్, మున్సిపల్ ఉద్యోగాలపై స్పష్టంగా మాట్లాడకుండా దాటవేసే ధోరణి అవలంబించడం సిగ్గుచేటని అన్నారు మంత్రి కేటీఆర్. కేవలం స్థానిక మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ను మాత్రమే చదివాడని ఎద్దేవా చేశారు. బహిరంగ సభకు నిర్మల్ నుండి జనాలు లేక ఇతర ప్రాంతం నుంచి జన సమీకరణ చేసారని విమర్శించారు. ప్రభుత్వంపై నిరసన తెలిపే ప్రతిపక్ష నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమని మండిపడ్డారు. ఏ ప్రభుత్వం శాశ్వతం కాదని ప్రజా సమస్యలపై గొంతు విప్పి నాయకులను అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దని పోలీసులు తమ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు

## గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సింగిరెడ్డి రంగారెడ్డి ఎన్నిక

**ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి స్వామి రెడ్డి...**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం నూతన కమిటిని గురువారం ఎన్నుకున్నారు.రెడ్డి సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా సింగిరెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి స్వామిరెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి రాజేశ్వరరెడ్డి,డైరెక్టర్ లుగా సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రవిందర్ రెడ్డి,రాజిరెడ్డి,లింగారెడ్డి,వడ్లకొండ నరేందర్ రెడ్డి,కలువల రాజేశ్వర్ రెడ్డి,కలువల సంపత్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.కుల సంఘం సభ్యులంతా ఐక్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు.నూతన కమిటీ ఎన్నిక పట్ల రెడ్డి కుల సంఘం సభ్యులంతా హర్షం వ్యక్తం చేశారు.




## శంకర్ పల్లి గ్రామ చిహ్నంగా శంకరుడి విగ్రహం

చేవెళ్ల..అక్టోబర్ 05 (వాయిస్ టుడే) శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి BDL క్రాస్ రోడ్‌లో గ్రామ చిహ్నంగా శంకరుడి విగ్రహాన్ని పట్టణ ప్రజలు ఏర్పాటు చేస్తున్నారు. చిన్న శంకర్ పల్లి వార్డు ప్రజలు శంకరుడి విగ్రహాన్ని ఏర్పాటు కొరకు భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ శంకరుడి విగ్రహాన్ని ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. శంకర్‌పల్లి పట్టణం పేరు రావడానికి గొప్ప చరిత్ర ఉందని పేర్కొన్నారు.

## చిన్నూరి రామకృష్ణ ప్రతిభపై ప్రతిభ



అశ్వాపురం అక్టోబర్ 5(వాయిస్ టుడే): భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం మొండిగుంట గ్రామానికి చెందిన చెన్నూరి రామకృష్ణ ప్రతిభ పై ప్రతిభ కనబరిచినాడు.తన చిన్న నాటి నుండి చదువుపై దృష్టి సారించి ప్రభుత్వ కొలువు కోసం ప్రయత్నం చేసి తొలుత మొదటి ప్రయత్నంలోనే 2018 సంవత్సరంలోప్రస్తుతం భద్రాచలం రామాలయంలో SPF కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రామకృష్ణ మరల రెండు మూడో ప్రయత్నంలో 2023 నిన్న విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో వరుసగా TSSP, SPF, AR, ఈ మూడు పోస్టుల్లో సెలెక్ట్ అయ్యాడు... కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది మరో ప్రయత్నంలో మూడు పోస్టులకు సెలెక్ట్ అయినా చెన్నూరి రామకృష్ణ టాలెంటును గ్రామ మరియు మండల ప్రజల మన్ననలు పొందుతున్నాడు... ఈ క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు,స్నేహితులు సైతం చెన్నూరి రామకృష్ణ కు శుభాకంక్షల వర్షం కురిపిస్తున్నారు.



## బతుకమ్మ పండుగకు ప్రత్యేకత

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉందని, ఆడపడుచులకు గొప్ప పండుగ అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్ లో ఆల్ఫోర్స్ బతుకమ్మ కార్నివల్క కార్యక్రమంలో దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆకర్షించాయి. దసరా మహోత్సవ సంబరం అంబరాన్నంటింది. సుమారు 150 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. సుమారు 300 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారు చేసి వారి ఆనందాన్ని కోలాట ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపైన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి**



వేములవాడ అక్టోబర్ 5 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర వెంకటస్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అది మర్చిపోయి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఒక మంత్రి స్థాయిల ఇలా మాట్లాడడం సరైనది కాదని ఆయన ఖండించారు, కాంగ్రెస్ పార్టీలో మీ తండ్రి కేంద్ర మంత్రి అయ్యారు, మీ బావ మంత్రయ్యారు అది మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ పైన విమర్శించడం సిగ్గుచేటు, కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీని విమర్శించే స్థాయి టిఆర్ఎస్ పార్టీకి కానీ మంత్రి కేటీఆర్ కు లేదు అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో 301 కోట్ల మిగులు బడ్జెట్ తో ఇస్తే 433 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్ర ప్రజలపై పెను బారాన్ని మోపిన ప్రభుత్వం ఏదైనా ఉన్నది అంటే అది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారులకు వచ్చినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా న్యాయం చేయని ప్రభుత్వం ఏదైనా ఉన్నది అంటే అది ఒక టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని అధికారంలోకి రాగానే 500 రూపాయలకు సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు మరియు కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఏకకాలంలో రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను ఇవ్వడం జరుగుతుందని వారన్నారు, ఇల్లు లేని నిరుపేదలకు జాగా ఉండి ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వబడునని వారన్నారు కాబట్టి పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీని మీరందరూ ఆశీర్వదించి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ చేతు గుర్తుపైన ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్ కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, దాడి మల్లేశం, కూర దేవయ్య, మండే రాజు మామిండ్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

## - మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నగరంలోని 38, 39వ డివిజన్ లలో మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పర్యటించారు. ముఖ్యమంత్రి హామీ చెందిన రూ. 133.84 కోట్ల అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటగా 39వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. విద్యానగర్ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కొండపల్లి సరిత సతీష్ తో కలిసి విద్యానగర్, వినాయక నగర్, విజయదుర్గా కాలనీల్లో మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు సీసీ రోడ్లు, ఎస్ డబ్ల్యూజీ డ్రయినేజీ, పైపులైన్, మంచి నీటి సరఫరా పైపులైన్ తదితర అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. 39వ డివిజన్లో గల్లీ గల్లీకి పాదయాత్ర చేసి మహిళలతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ రోడ్లు, డ్రయినేజీ సమస్యలన్నీ పూర్తి చేసి, మట్టి రోడ్లు కనిపించకుండా చేస్తామని మహిళలకు, డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు లను డివిజన్ కు చెందిన వినయాకనగర్ జనరల్ సెక్రటరీ ఏన్నమనేణి నిహారిక ప్రకాష్ రావు దంపతులు,



కార్పొరేటర్ కొండపల్లి సరిత సతీష్ దంపతులు శాలువాలతో సత్కరించారు. 38వ డివిజన్లో పర్యటించి స్థానిక కార్పొరేటర్ కచ్చు రవితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. 43వ డివిజన్ కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్ కలిసి ప్రభుత్వం బతుకమ్మ దసరా పండగకు కానుకగా ఇచ్చే బతుకమ్మ చీరలను మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..50 సంవత్సరాలు కాంగ్రెస్, బీజేపీ ఆంధ్రా పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి జరగక నష్టపోయిందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత 10 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఆశీర్వదించి మా చేతులు బలోపేతం చేయాలన్నారు. అనంతరం మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో 4వ సారి గంగుల కమలాకర్ ను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మతాల పండుగలకు గౌరవం

## -మేయర్ సునీల్ రావు



కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పండుగలకు కానుకలు అందించి సర్వ మతాలను గౌరవిస్తున్నారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయ పండగ బతుకమ్మ, దసరాను పురస్కరించికొని కరీంనగర్లోని 33వ డివిజన్లో గురువారం స్థానిక ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్లో బతుకమ్మ చీరలను నగరపాలక సంస్థ ద్వారా మేయర్ యాదగిరి సునీల్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్వ మతాల పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండగకు నగరపాలక సంస్థ ద్వారా పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు సంతోషంగా బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అశ్వాపురం, సెప్టెంబర్ 5: (వాయిస్ టుడే). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని రైతు వేదికలో గురువారం 22 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, దసరా కానుకగా బతుకమ్మ చీరలను, కెసిఆర్ క్రీడా సామాగ్రి కిట్లను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు ఆసరాగా నిలుస్తుంది అని అన్నారు. పేదింటి ఆడబిడ్డకు పెండ్లి కానుకగా రూ లక్ష 116 అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్యవివాహాలు సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ సంతోషంగా జరుపుకునేలా సీఎం కేసీఆర్ చీరలు పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. క్రీడలతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడమే కాకుండా ప్రతి వ్యక్తి రాష్ట్రంలో ఆరోగ్యవంతంగా జీవించాలనేది తమ లక్షమని ఆయన అన్నారు. రాష్ట్రం నుండి అత్యధిక మంది క్రీడాకారులను ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనేలా చేయడమే తమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు, సర్పంచులు, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు వితరణ

అశ్వాపురం, సెప్టెంబర్ 5:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని సుమారు 26 మంది నిరుపేద విద్యార్థులకు కోలిశెట్టి సోమయ్య ఆధ్వర్యంలో గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ వారు గురువారం ఒక్కొక్క విద్యార్థికి ఐదువేల రూపాయల చొప్పున జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచన రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేస్తున్న సహాయ కార్యక్రమాలను కొనియాడారు. సోమయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నల్లగట్ల సత్య ప్రకాష్, లెక్చరర్ సుధాకర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు రఘునాథ్, రాము, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మికతలో ముందుండాలని ఇస్కాన్ ఆలయ నిర్మాణం: మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)కరీంనగరాన్ని ఓ వైపు పర్యాటకంగా అభివృద్ధి చేస్తూనే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం హరే రామ హరే కృష్ణ, ఇస్కాన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కరీంనగరానికి ఓ వైపు టీటీడీ శ్రీవారి ఆలయం, మరో వైపు ఇస్కాన్ ఆలయంతో నగరం ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లివిరియనున్నాయన్నారు. నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో గొప్ప క్షేత్రాన్ని నిర్మిస్తున్నామని, ఇప్పటికే ఆలయ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ 10 ఎకరాల స్థలాన్ని కేటాయించగా, ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నామన్నారు. మరో 15 రోజుల్లో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇస్కాన్ ఆలయ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, ఇస్కాన్ వారిచే 20 కోట్లతో ఆలయ పనులను త్వరలోనే ప్రారంభించుకోనున్నామన్నారు. ఆలయ నిర్మాణం గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈనెల 7, శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి ఆలయాన్ని నిర్మించే ప్రతిపాదిత స్థలం వరకు హరే రామ హరే క్రిష్ణ ఆధ్వర్యంలో రాధ గోవిందుడి శోభాయాత్రను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. నగర వాసులు సైతం పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, హరేరామ హరేకృష్ణ ప్రతినిధులు నరహరి స్వామి, బుర్ర మధుసూధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, రాజ భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యారేజీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం



కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరంలో టీఎస్ ఆర్టీసీ ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2023 ట్రైనింగ్ ఛాలెంజ్లో భాగంగా గ్యారేజీ సిబ్బందికి శిక్షణా శిబిరాన్ని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్, కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరితతో కలిసి ప్రారంభించారు. ఈనెల 13వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రతి రోజు 60 మంది గ్యారేజీ సిబ్బందికి ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రీజియన్లోని 11 డిపోలలో నుంచి దాదాపు 500 గ్యారేజీ సిబ్బందికి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణ మెకానికల్ సూపర్వైజర్లు, మెకానిక్స్, ఆర్టిసన్స్, గ్యారేజీలో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) కె. సత్యనారాయణ, డిపో మేనేజర్లు కరీంనగర్-1,కరీంనగర్-2 ఎల్.మల్లేశం, వి.మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ ఎం.చంద్రయ్య, డిపో సూపర్వైజర్లు కవిత, వీరస్వామి. తిరుపతి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), కరీంనగర్ కార్యాలయ మెకానికల్ సూపర్వైజర్ రవి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రేస్ అధ్యక్షులుగా మహేష్

జనగాం జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన అద్యక్షులుగా తాళ్లపెల్లి మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం గ్రామ నూతన ఎన్నికల సమావేశంలో సర్పంచ్ జిట్టబోయిన రాజు, ఎంపీటీసీ గూడెల్లి సురేష్ శిరీషల అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జెనిగల లింగం, ఎండీ పాషా, ప్రధాన కార్యదర్శి లింగరబోయిన కార్తీక్, కార్యదర్శులుగా చిక్కుడు భాస్కర్, రాజు, కోశాధికారిగా జెట్టబోయిన రాజు, సలహాదారులుగా జిట్టబోయిన రాజశేఖర్, పెండల నరేష్ ఎన్నుకోవడం జరిగింది.



# సాయినాధుని ఆలయంలో మహా అన్నదానం

అశ్వాపురం, సెప్టెంబర్ 5:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంమండల కేంద్రంలోని కాల్వ బజార్ శిరిడి సాయినాథ్ దేవాలయంలో ఆలయ ధర్మకర్త నలగట్ల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం ప్రముఖ గ్రామీణ వైద్యులు సాదు అర్జున్-రాంబాయి దంపతుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అన్నం అంటే ఆహారం, దానం అంటే ఇవ్వడం లేదా దానం చేయడం అని, ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు అని అన్నారు. ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు అని అన్నారు. సాయినాధుని ఆలయంలో ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంను సాయి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి కృష్ణ, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నల్లగట్ల అరుణ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# పనుల ప్రగతిలో శ్రద్ధ వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)జిల్లాలో నిర్వహించే అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీసీ చార్జెస్, ఎలార్ఎస్, ఇంటింట చెత్తసేకరణ, వర్మి కంపోస్ట్, వంద శాతం ట్యాక్స్ కలెక్షన్, పబ్లిక్ ఇన్సిట్యూట్ల క్లీనింగ్ లపై ఎంపీఓ, డీఎల్పీఓ విద్యుత్ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలలో స్ట్రీట్ లైట్, మంచినీటి సరఫరా పనులు సక్రమంగా జరగాలన్నారు. వారంలోగా అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం ట్యాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, ప్రతి మాసం వచ్చే కరెంట్ బిల్లులు డ్యూ లేకుండా చెల్లించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా గ్రామాలలో గతంలో రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్లు కలిగి రూ.1000లు చెల్లింపులు చేసిన ధరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. సానిటేషన్ ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు ఇంటింటి చెత్తసేకరణ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పంచాయతీ. కార్యదర్శుల హాజరు ప్రతిరోజు ఉదయం 9 గంటల లోగా డీఎస్ఆర్ యాప్ ద్వారా నమోదు చేయాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులు ప్రతి వారానికి 4 గ్రామ పంచాయతీలు తనిఖీ చేసి సంబంధిత యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వీరబుచ్చయ్య, డీఎల్పీఓలు, ఎంపీఓలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నేత కార్మిక మహిళలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాజపేట మండలంలోని బేగం పేట గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో అమ్మబాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన నేత కార్మిక మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో బీర్ల ఐలయ్య ని ఎమ్మెల్యే గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు.



## రాజపేట మండలంలో బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

భువనగిరి:– రాజపేట మండలం బూర్గుపల్లి గ్రామం నుండి బిఆరెస్ పార్టీ కి చెందిన నాయకులు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ లోకి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ జూకంటి వెంకటేష్,గ్రామ పాల సంఘం చైర్మన్ నా రెడ్డి యాకోబ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్,మాడిశెట్టి జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి,నారెడ్డి మోహన్ రెడ్డి,విజయ్ రెడ్డి,మల్లారెడ్డి,కృష్ణ రెడ్డి,జూకంటి చెన్నయ్య,మాడి షెట్టి మహేందర్,దప్పు రమేష్,తూర్పు పాటి చంద్రం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగ పెంటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జూకంటి చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, మండల నాయకులు చిన్న పోశయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ అమరజీవి తేలు రాజలింగం ఆశయ సాధన కోసం పనిచేయాలి

### జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (వాయిస్ టుడే): కామ్రేడ్ అమరజీవితేలు రాజలింగం మహాసేన కోసం మనం పని చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి జిబ్బర్ నాయక్ అన్నారు. ఎన్సిపిఐయు పార్టీ మాజీ కార్యదర్శి కామ్రేడ్ తేలు రాజలింగం మూడవ వర్ధంతి సభను కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించరు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ తేలు రాజాలింగం చేసిన పోరాటాలు మరువలేనివని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక కార్యకర్త పనిచేయాలని ఆయన వర్ధంతి సందర్భంగా పిలుపునిచ్చారు .మారుమూల గ్రామంలో పుట్టి ఎన్నో వడిదోడుగులను అధిగమించి అనేక నిర్బంధాలను ఎదుర్కొని బూర్జువా పార్టీలకు తలగకుండా అనేక ఉద్యమాలు చేసినటువంటి ఉద్యమ నేత తేలు రాజలింగం అని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాలు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార మార్గాల కోసం పనిచేసేవాడని అటువంటి నాయకుడిని స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అందరూ కామ్రేడ్ తెలుగు రాజలింగం ప్రయాణించిన వైపు ప్రయాణం చేస్తూ వాటిని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, సుజాత, బట్టు లక్ష్మి ,షాకీర్ .కుమ్మరి సామి. శోభ. సత్తయ్య. లింగం. రమేష్. రవితోపాటు 100 మంది పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను గురువారం కోనాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ చేతుల మీద గా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిచ్చే విధంగా జరుపుకునే బతుకమ్మను ఘనంగా నిర్వహించుకునేందుకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. బతుకమ్మ జాతరను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బతకమ్మ యొక్క విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు.

# చిన్నముల్కనూర్‌కు చెందిన ముగ్గురికి కానిస్టేబుల్ కొలువులు

## హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సన్మానం



చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణలో కానిస్టేబుల్ నియామకాల ప్రక్రియ పూర్తైంది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను టీఎస్ఎల్పీఆర్బీ రిలీజ్ చేసింది. ఈ క్రమంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురికి కొలువులు వచ్చాయి. దీంతో, ఆ కుటుంబ సభ్యులు, అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామానికి చెందిన నారాయణపురం సంపత్–స్వరూప దంపతుల కుమారులు అజయ్, నరేష్ అనే ఇద్దరు ఓపెన్ క్యాటగిరిలో క్వాలిఫై అయినారు. అదేవిధంగా బరిగల బాబు–రజిత దంపతుల కూతురు అఖిల 112 మార్కులతో కానిస్టేబుల్ ఉద్యోగాలలో క్వాలిఫై అయినందున గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు మరియు యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. తమ గ్రామానికి చెందిన ముగ్గురికి పోలీస్ కానిస్టేబుల్ కొలువులు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో చిగురుమామిడి మండలంలో దాదాపు 17 మంది యువతీ యువకులు ఏ ఆర్, సివిల్, ఫైర్ తదితర పోస్టులలో ఉత్తీర్ణులు అయినారు. చిన్న ముల్కనూర్ లో ముగ్గురు, బొమ్మనపల్లిలో నలుగురు, ఇందుర్తిలో ఇద్దరు, రేకొండలో ఇద్దరు, ముదిమాణిక్యంలో ఇద్దరు, లంబాడిపల్లెలో ఇద్దరు, నవాబుపేటలో ఒకరు, చిగురుమామిడిలో ఒకరు చొప్పున ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెసరి రాజేశం, బుర్ర తిరుపతి గౌడ్, పూదరి వేణు, బరిగల సదానందం, అనగోని అంజనేయులు, కయ్యం శ్రీనివాస్, రంగు శ్రీధర్, చిలివేరి వెంకటేష్, హమీద్, పూదరి రాజు, చిలివేరి శ్రీనివాస్ కన్నో సతీష్, బరిగెల మధు పాల్గొన్నారు.

# 12 కోట్లతో గుండాల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆలేరు నియోజకవర్గంలోని మరిపడిగ గ్రామంలో రూ.5 లక్షలతో యాదవ కమ్యూనిటీ భవనం, రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం,శివాలయం దగ్గర రూ.4లక్షలతో సీసీ రోడ్డు, మరిపడిగ నుండి గంగాపురం వరకు రూ. 3 కోట్ల 20 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన,నూనెగూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, రూ.4లక్షలతో నూనెగూడెం నుండి కామారెడ్డిగూడెం రోడ్డు వరకు సీసీ రోడ్డు శంకుస్థాపన, నూనెగూడెం నుండి బండకొత్తపల్లికి రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులకు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.బండకొత్తపల్లి గ్రామంలో రూ.3 లక్షలతో పాల సెంటర్ భవనం శంకుస్థాపన,వస్తాకొండూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన,పెద్దపడిశాల గ్రామంలో రూ.5 లక్షలతో బీసీ కమ్యూనిటీ భవనం శంకుస్థాపన, తుర్కలషాపూరం గ్రామంలో రూ.3 కోట్ల 50 లక్షలతో వాగుపై బ్రిడ్జి పనులు, రూ.4 లక్షలతో ఎస్సి కమ్యూనిటీ భవనం శంకుస్థాపన,వంగాల గ్రామంలో రూ.5 లక్షలతో యూత్ భవనం, రూ.5 లక్షలతో ముల్టి పర్పస్ భవనం శంకుస్థాపన చేశారు.

అంబాల గ్రామంలో రూ.2 కోట్ల 84 లక్షలతో అంబాల నుండి రామారం వరకు బీటీ రోడ్డు



శంకుస్థాపన,గుండాలలో రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, రూ. 35 లక్షలతో మాదరబోయిన శ్రీను పొలం నుండి స్మశానవాటిక వరకు సీసీ రోడ్డు, మంగలి వాడలో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన,మాసాన్ పల్లి గ్రామంలో రూ.4 లక్షలతో మత్స్యశాఖ సహకార సంఘం భవనం శంకుస్థాపన, బ్రహ్మణపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో ముదిరాజ్ వాడలో బీసీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, సుద్దాల గ్రామంలో రూ.3 లక్షలతో పాల సెంటర్ భవనం, రూ.15 లక్షలతో బీరప్ప గుడి నుండి స్మశానవాటిక వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన,వెల్మజాల గ్రామంలో రూ.3 లక్షలతో రైతువేదిక ప్రాంగణంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.




## కష్టపడ్డారు కొలువులు కొట్టారు

### యువతులకు అభినందనలు తెలిపిన సిపిఐ గ్రామ శాఖ

ఖమ్మం రూరల్: వారివి సాధారణ మధ్యతరగతి కుటుంబాలే... కానీ చదువుకుంటున్న దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. పట్టుబట్టి సాధన చేసి గమ్యాన్ని చేరుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన దాసరి కవిత, కుసుమూరు నవ్య బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తాను చాటారు. కవిత సివిల్ కానిస్టేబుల్ గా.. నవ్య ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగాలను పొందారు. ఈ సందర్భంగా యువతులు మాట్లాడుతూ... తమ చిన్న నాటి నుంచి తల్లిదండ్రులు పేదరికంలో మగ్గుతూ కూడా తమ ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఎంతో కష్టపడ్డారన్నారు. వారు పడుతున్న కష్టానికి ప్రతిఫలాన్ని అందించాలనే లక్ష్యంతో సాధన చేసి సాధించినట్లు తెలిపారు. తమ కుమార్తెలు ఉద్యోగాలు పొందడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు. వీరికి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొప్పి గాంధీ, సిపిఐ నాయకులు కలింగ మోహన్ రావు, నువ్వుల మోహన్రావు, దాసరి అశోక్, యువజన సంఘం నాయకుడు షేక్ షాని, ఎస్ఎంసి చైర్మన్ పల్లె నరసింహారావులతో పాటు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 5: సీఎం కేసీఆర్, రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ సహాయ, సహకారాలతో ఖమ్మం నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామనిరవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో పలువురు లబ్దిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందించారు. పలుచోట్ల నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 2 వేల మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అప్పగించామన్నారు. అలాగే అర్హులైన వారికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి జీవో 58 ప్రకారం ఇండ్ల పట్టాలు అందజేస్తున్నామన్నారు. నగరంలోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామన్నారు. గతంలో నగరంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే నీటి సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరం తర్వాత అంతటి ప్రగతి సాధించిన నగరం ఒక్క ఖమ్మమేనని స్పష్టం చేశారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఽ





## భువనగిరి మండల యువతకి డ్రైవింగ్ లైసెన్స్‌లను ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి అందజేత

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి మండలంలోని యువతకు స్వంత నిధులు వెచ్చించి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లను స్థానిక భువనగిరి పట్టణంలోని ఎకే ప్యాలెస్ లో 2300 మందికి యువకులకు భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత 2000పెట్టి లైసెన్స్ తీసుకోవాలంటే వారి ఆర్థిక పరిస్థితులకు ఇబ్బంది ఉండొచ్చని, ఎందుకనగా వారు చదువుకోడానికే డబ్బులు ఖర్చవుతుంటాయి కాబట్టి అని అదేవిధంగా రోడ్డుపై వెళ్తూ ఉంటే ఏదైనా జరగరాని సంఘటన జరిగినా, ఎదుటి వాహనంకు ఢీ కొట్టిన లైసెన్సు లేనిచో ఇన్సూరెన్స్ రాదు కాబట్టి,లైసెన్సు అవసరం ఎంతైనా ఉందని, అందుకుగాను ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు.యువత మీద వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని, ఈ లైసెన్స్ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, లైసెన్స్ లేకపోతే రోడ్డుపై వెళ్తుంటే ట్రాఫిక్ పోలీస్ వారు ఆపి డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే చాలాన్ వేయడం జరుగుతుందని, అదే లైసెన్స్ ఉంటే ఆ బారిన పడకుండా ఉంటారని ప్రతి ఒకరు డ్రైవింగ్ లైసెన్సును తమ విధిగా పొందాలని ఎమ్మెల్యే అన్నారు.